



మంత్రి గుమ్మనూరును అడ్డుకుంటున్న రైతులు, సిపిఎం నాయకులు

మార్కెట్ ధరకే...

- ఇట్టినా భూములు ఇస్తానంటూ మంత్రి గుమ్మనూరు ప్రకటన
- రైతుల నుంచి తీసుకుంది రూ.22 వేలకే
- ప్రస్తుత మార్కెట్ ధర రూ.3.5 లక్షలకు పైగానే

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

మంత్రి గుమ్మనూరు జయరాం ఇట్టినా కంపెనీ నుంచి కొన్న వంద ఎకరాల భూములను రైతులకు తిరిగి ఇస్తానని ఆస్పరిలో ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకల్లో బుధవారం ప్రకటించారు. 'ఇకేంటి అక్కడితే అయిపోయింది కదా' అనుకుంటే పొరబడినట్లే... మంత్రి మాటల్లో పెద్ద తిరుకాసు దాగి ఉంది. ప్రస్తుత మార్కెట్ రేటుకే రైతులకు రిజిస్ట్రేషన్ చేసి ఇస్తానని మంత్రి వెల్లడించారు. రైతుల నుంచి రూ.22 వేలకే తీసుకున్నారు. కానీ ప్రస్తుత మార్కెట్ ధర రూ.3.5 లక్షలకు పైగానే పలుకుతోంది. అంటే రైతులు ఇప్పుడు తిరిగి వారి పొలం పొందాలంటే బయట మార్కెట్ ధర పెట్టి కొనాల్సిందే. దీనిపై రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది...



ఇట్టినాకు రైతులిచ్చిన భూములు

జిల్లాలోని ఆస్పరి మండలంలోని ఆస్పరి, చిన్న హోతూరు, ఆలూరు మండలంలోని పెద్ద హోతూరు గ్రామాల్లో పరిశ్రమ ఏర్పాటు చేస్తామని ఇట్టినా అనే ప్రయివేట్ సంస్థ పేరుతో రైతుల దగ్గర నుంచి 2005లో భూములను సేకరించారు. దాదాపు 170 మంది రైతుల నుంచి 454.37 ఎకరాల భూమిని బెంగళూరుకు చెందిన ఇట్టినా కంపెనీ పేరుతో కొంత మంది భాగస్వాములు ఎకరా రూ.22 వేలతో కొనుగోలు చేశారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని కంపెనీ పేరుతో పత్రాలను కూడా అందజేశారు. ఇప్పుడు కంపెనీ పెట్టకుండా ఆ భూములను కొందరు సాగు చేసుకుంటున్నారు. రైతులు తమ భూములను తమకు ఇవ్వాలని కోరినా ఇవ్వడం లేదు. చివరికి లీజ్ అడిగినా ఇచ్చేది లేదంటూ తేల్చి చెబుతున్నారు. మొత్తం భూమిలో ఆస్పరి రెవెన్యూ పరిధిలో 30 మంది రైతులకు చెందిన 142.01 ఎకరాల భూమిని మంత్రి సమీప బంధువుల పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు గతంలోనే ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంలో మంత్రి గుమ్మనూరు భార్యకు ఐడి నోటీసులు ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. మంత్రి దానిని ఖండించారు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యల్లో ఇట్టినా కంపెనీ నుంచి వంద ఎకరాలు కొన్నది వాస్తవమేనని ఒప్పుకున్నారు. మార్కెట్ ధరకే రిజిస్ట్రేషన్ చేసి ఇస్తానని చెప్పారు. ప్రస్తుతం ఆ భూముల మార్కెట్ విలువ రూ.3.5 లక్షలకు పైగానే ఉంది. అంత వెచ్చించి తామెలా తమ భూములను తిరిగి కొనగలమని రైతుల నుంచి ఆందోళన వ్యక్తం అవుతోంది.

రైతులను, ప్రజలను మోసం చేయడమే



మార్కెట్ ధరకు భూములను తిరిగి రైతులకు ఇస్తానని మంత్రి ప్రకటించడం రైతులను, ప్రజలను మోసం చేయడం తప్ప మరోటి కాదు. మంత్రికి సంబంధం లేకున్నా భూములు కొన్నారు. మంత్రిగా ఉండి అలా భూములను కొనడమే నేరం. ఇప్పుడు ఆయన రిజిస్ట్రేషన్ చేసిచ్చినా చెల్లదు. గెలిస్తే రైతుల భూములను ఉచితంగా ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీని నిలబెట్టుకోవాలి. ఇట్టినా కంపెనీ నుంచే ప్రభుత్వం ద్వారా పాస్ పుస్తకాలు ఉచితంగా ఇప్పించాలి.

\- డి.గౌస్ దేశాయ్, సిపిఎం జిల్లా కార్యదర్శి.

తీసుకున్న ధరకే వెనక్కి ఇవ్వాలి



మా కుటుంబంలో మా భర్త, ముగ్గురు అన్నదమ్ములు కలిసి 12 ఎకరాలు ఇచ్చాం. కంపెనీలో ఉద్యోగం ఇస్తామంటే రూ.22 వేలకు భూములు ఇచ్చాం. ఇప్పటి వరకూ కంపెనీ లేదు. ఉద్యోగమూ లేదు. మా భూములు మా నుంచి తీసుకున్న ధరకే మాకు వెనక్కి ఇవ్వాలి.

\- బోయ రామేశ్వరమ్మ, ఆస్పరి.

అప్పుడు రూ.20 వేలే ఇచ్చారు



మేము 4.80 ఎకరాలు ఎకరా రూ.22 వేల చొప్పున ఇట్టినా కంపెనీకి ఇచ్చాం. అందులోనూ రిజిస్ట్రేషన్ చార్జీలు మినహాయించుకుని రూ.20 వేలు మాత్రమే ఇచ్చారు. ఇప్పుడు ఎకరా భూమి విలువ రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షలు ఉంది. గతంలో మా నుంచి తీసుకున్న ధరకే మా భూములను తిరిగి ఇవ్వాలి.

\- రామకృష్ణ, రైతు, ఆస్పరి.

మార్కెట్ ధరలను చెల్లిస్తే

భూములు ఇస్తాం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్

ప్రజాశక్తి - ఆస్పరి

రైతులు మార్కెట్ ధర చెల్లిస్తే ఇట్టినా సంస్థ నుంచి కొనుగోలు చేసిన భూములను ఇచ్చేస్తానని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ స్పష్టం చేశారు. బుధవారం ఆస్పరిలో 'గడపగడపకు మన ప్రభుత్వం' చేపట్టారు. ఆస్పరి చౌరస్తాలో రూ.65 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, రూ.80 లక్షలతో నిర్మించిన సచివాలయాలను ప్రారంభించారు. అంతకుముందు సొసైటీ ఛైర్మన్ కట్టెల గోవర్ధన, సిఇఒ అశోక్ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా నుంచి సచివాలయల వరకు ర్యాలీ నిర్వహించారు. మేళతాళాలు, బాణసంచాలు పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సర్పంచి మూలింటి రాధమ్మ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రక్తదాన శిబిరం నిర్వహించారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని తెలిపారు. రాబోయే 2024 ఎన్నికల్లో వైసిపి 175 సీట్లు గెలుస్తుందని, ఆలూరు నుంచి తననే మళ్లీ గెలిపించాలని ప్రజలను కోరారు. పత్తికొండ రోడ్డులోని కాలనీలో పర్యటించారు. కుళాయి, వీధిలైట్లు, సిసి రోడ్లు లేవని కాలనీ వాసులు మంత్రి దృష్టికి తెచ్చారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణ స్వామి, కెడిసిసి జిల్లా డైరెక్టర్ రాఘవేంద్ర, జడ్‌పిటిసి దొరబాబు, ఎంపిపి ఉమాదేవి, మండల కన్వీనర్ పెద్దయ్య, ఎంపిడిఒ మల్లేశ్వరి, తహశీల్దార్ కుమార స్వామి, నాయకులు రామాంజనేయులు, పురుషోత్తమ రెడ్డి, కేశవరెడ్డి, తిమ్మప్ప, ప్రకాష్ పాల్గొన్నారు.

అమ్మిన ధరకే భూములు ఇవ్వాలి : సిపిఎం

ఇట్టినా సంస్థకు అమ్మిన ప్రకారం డబ్బులు తీసుకొని రైతుల భూములను వారికే ఇవ్వాలని సిపిఎం మండల నాయకులు బాలకృష్ణ, రంగస్వామి, రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఇట్టినా సంస్థకు భూములు అమ్మిన బాధిత రైతులు సిపిఎం ఆధ్వర్యంలో మంత్రి గుమ్మనూరు జయరామ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తమ భూములు తమకే ఇవ్వాలని రైతులు మహానంది, రామకృష్ణ, బలరాం, పరిశప్ప, మహానంది కోరారు. మంత్రి మాట్లాడుతూ... ఆస్పరిలో ఇట్టినా ప్లాంటేషన్ కంపెనీ కోసం 150 ఎకరాల భూమిని రూ.21 వేలకు రైతులు ఇచ్చారని తెలిపారు. ఇట్టినా ప్లాంటేషన్ కంపెనీ కోసం అమ్మిన భూములను మంజునాథ్ నుంచి రైతుల భూమిని కొనడం వాస్తవమేనని చెప్పారు. రైతుల భూమిని రైతులకే భూమి విలువ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని హామీఇచ్చారు.

నేరాల నియంత్రణకు ప్రత్యేక నిఘా ఉంచాలి

- పత్తికొండ డిఎస్‌పి కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎస్‌పి

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ డిఎస్‌పి కార్యాలయాన్ని జిల్లా ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పత్తికొండ డిఎస్‌పి కార్యాలయంలో పత్తికొండ సబ్ డివిజన్ పోలీసు అధికారులతో క్రైమ్ రివ్యూ చేశారు. పోలీసులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. నేరాల నియంత్రణకు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. నేరాల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తూ ఎప్పటికప్పుడు నేరస్తులపై నిఘా ఉంచాలన్నారు. పోలీస్‌స్టేషన్ల పరిధిలో రాత్రి పూట గస్తీలను పెంచాలన్నారు. పత్తికొండ డిఎస్‌పి శ్రీనివాసులు, పత్తి కొండ రూరల్ సిఐ రామకృష్ణా రెడ్డి, టౌన్ సిఐ మురళీ మోహన్, దేవనకొండ ఎస్ఐ భూపాల్, మద్ది కెర ఎస్ఐ రామంజనేయులు , తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున ఉన్నారు.



పత్తికొండ డిఎస్‌పి కార్యాలయంలో ఎస్‌పి

సంచార వర్గాల అభివృద్ధికి చర్యలు

- సంచార వర్గాల డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ బోర్డు సభ్యులు తుర్క నరసింహ

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

సంచార వర్గాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నట్లు సంచార , అర్ధ సంచార వర్గాల డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ బోర్డు మెంబర్ తుర్క నరసింహ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో సంచార వర్గాల సంక్షేమం, అభివృద్ధిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది మహానుభావులు పుట్టిన రాయలసీమ ప్రాంతానికి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో సంచార, అర్ధ సంచార జాతులు వారికి ప్రాధాన్యతనిచ్చి వారి అభివృద్ధికి అన్ని రకాలుగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. విద్య, వైద్యం, ఉపాధి అనేది అట్టడుగున ఉన్న ప్రజలకు అందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సంచార జాతుల సంక్షేమం కోసం బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు వారి స్థితిగతులను, జీవన అలవాట్లపై నివేదికలకు సంబంధించి చర్యలు తీసుకుంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్య పట్ల అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, అందుకు నిదర్శనమే ఈరోజు ఆంధ్రప్రదేశ్ విద్యలో మంచి ర్యాంకింగులో ఉందని తెలిపారు. సంచార జాతుల పిల్లలందరూ రాబోయే రోజుల్లో ఉన్నత విద్యను చదువుకునే అవకాశాలు లభించాలన్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఉపాధ్యాయులు విద్యా బోధనకు ముందుగానే సంబంధిత పాఠ్యాంశాలపై పూర్తి సన్నద్ధత కావాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, డిఎస్‌పి మహేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తుర్క నరసింహా

ఎస్ఐ, కానిస్టేబుల్ వయోపరిమితి పెంచాలి

- నిరుద్యోగ, యువజన సంఘాలు
- జగన్ చిత్రపటానికి వినతి పత్రం ఇచ్చిన నిరుద్యోగులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎస్ఐ కానిస్టేబుల్ వయోపరిమితిని పెంచాలని నిరుద్యోగ , యువజన ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం కలెక్టరేట్ ఎదుట ఆంధ్రప్రదేశ్ ఉద్యోగాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి వినతి పత్రాన్ని అందించి నిరసన తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా అధ్యక్షతన జరిగిన ధర్నానుద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ , ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని ముఖ్యమంత్రి జగన్ అడుగితే నిరుద్యోగులు ఓటేసి గెలిపించారన్నారు. ఇప్పుడు నిరుద్యోగులకు కూడా నాలుగేళ్ల నుంచి నుండి నోటిఫికేషన్ లేకపోవడంతో ఎస్ఐ కానిస్టేబుల్ అభ్యర్థుల వయోపరిమితి ఐదేళ్లు పెంచాలన్నారు. భారీగా సిలబస్ ఉన్నందువల్ల పరీక్ష గడువు మూడు నెలలు పెంచాలని, కనీసం ముఖ్యమంత్రి జన్మదిన రోజయినా సరే నిరుద్యోగుల పట్ల సానుకూలంగా వ్యవహరించి నిరుద్యోగులకు కూడా ఛాన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు ప్రతి సంవత్సరం ఖాళీలన్నింటిని కలిపి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి మూడేళ్ల తర్వాత కేవలం 6100 కానిస్టేబుల్, 413 ఎస్ఐ పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మాట తప్పను మడమ తిప్పనన్న ముఖ్యమంత్రి నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంవత్సరం 6700 ఎస్ఐ కానిస్టేబుల్ ఉద్యోగాలు అంటే 20100 పోస్టుల సంఖ్యను పెంచాలన్నారు. మహిళలు కేవలం సివిల్ ఎస్ఐకి మాత్రమే అర్హులవుతారని, ఎఆర్ ఫైర్ ఫారెస్ట్ జైలు వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. గడువు పెంచకపోతే నిరుద్యోగులను కలుపుకొని ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్ బాషా, జిల్లా నాయకులు ప్రకాష్, నాయకులు రాము, దస్తగిరి, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు అమర్, కర్నూలు మండల కార్యదర్శి అంజి, నగర నాయకులు విజయ్, అబ్బు, ఎఐవైఎఫ్ నగర అధ్యక్షులు బాబయ్య, నాయకులు రామచంద్ర, అంజి, నిరుద్యోగ యువత నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.



సిఎం చిత్రపటానికి వినతిపత్రం ఇస్తున్న నిరుద్యోగ, యువజన సంఘాల నేతలు



మెడికవర్ హాస్పిటల్‌లో ఎన్ఐసియు యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని, మేయర్ బివై. రామయ్య, మహేశ్వర్‌రెడ్డి

మెడికవర్‌లో ఎన్ఐసియు ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు మెడికవర్ హాస్పిటల్‌లో ఎన్ఐసియు (లెవెల్3) విభాగాన్ని నూతనంగా ప్రారంభించారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు మేయర్ బివై.రామయ్య ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ముఖ్య అతిధులు మాట్లాడుతూ అత్యాధునిక సదుపాయాలతో చిన్న పిల్లలకు వైద్యాన్ని అందిస్తునందుకు మెడికవర్ యాజమాన్యాన్ని అభినందించారు. పిల్లలు త్వరగా జన్మించినప్పుడు, ఆరోగ్య సమస్యలు లేదా కష్టంగా పుట్టినప్పుడు వారు ఆసుపత్రిలోని ఎన్ఐసియుకు వెళతారని, ఎన్ఐసియు అంటే 'నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్.' అక్కడ, శిశువులు నిపుణుల బృందం నుండి 24 గంటలపాటు సంరక్షణ పొందుతారన్నారు. మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఏ ఒక్క పేదవాడు వైద్యం అందక చనిపోకూడదన్న ఉద్దేశంతో ఆనాడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి ఒక్క పేదవానికి కార్పొరేట్ వైద్య సేవలు అందించేందుకు ప్రవేశపెట్టిన పథకం ఆరోగ్యశ్రీ అని ఆరోగ్యశ్రీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న కర్నూలు మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి ప్రత్యేకంగా అభినందించారు. అన్ని రకాల వ్యాధులను ఆరోగ్యశ్రీ కిందకు తీసుకువచ్చి ప్రతి కార్పొరేట్ వైద్యశాలలో నాణ్యమైన వైద్యాన్ని పేద ప్రజలకు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు భరోసా కలిగే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. 108 ,104 వంటి వాటిని అందుబాటులోకి తెచ్చారన్నారు. కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి, సెంటర్ హెడ్ నీలా రెడ్డి, చిన్న పిల్లల వైద్య అధిపతి డాక్టర్ జి.భరత్ రెడ్డి , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

- నగరంలో పలుచోట్ల సేవా కార్యక్రమాలు
- రక్తదాన శిబిరాలు, కేక్ కట్టింగులు

ప్రజాశక్తి -కర్నూలు క్రైమ్



రక్తదానం చేస్తున్న మాజీ ఎంపీ బుట్టరేనుక , హాజరయిన ఎమ్మెల్యేలు కాటసాని భూపాల్‌రెడ్డి, హఫీజ్‌ఖాన్, మేయర్ బివై.రామయ్య

కర్నూలు నగరంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడు కలును ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, పార్టీ అభిమానులు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే హఫీస్ ఖాన్ ఆధ్వర్యంలో కర్నూలు రాయల్ ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో యువకులు భారీ ఎత్తున రక్తదానం చేశారు. బుధవారపేటలో వైసిపి నాయకులు కేదర్నాథ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. వైసిపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బివై. రామయ్య అధ్యక్షతన కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి. మోహన్ రెడ్డి, నగర అధ్యక్షులు సత్యనారాయణమ్మ, పాటు పలువురు నాయకులతో కార్పొరేటర్లతో కలిసి కేక్ కట్ చేశారు. శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ సర్కిల్‌లో గ్రంధాలయం చైర్మన్ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమానికి హఫీజ్ ఖాన్ కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించి చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ చేతుల మీదగా వృద్ధులకు చీరల పంపిణి చేశారు. 23వ వార్డు శ్రీరామ్ నగర్‌లో వైసిపి స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ చేతుల మీదగా, 11వార్డు కార్పొరేటర్ ఫరాజ్ ఖాన్ ఆధ్వర్యంలో, 2వ వార్డు ఫిరోజ్ ఖాన్ స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిసిఎంయస్ చైర్మన్ దంపతులు సిహెచ్. మద్దయ్య, శిరోమణి ఆధ్వర్యంలో డిసిఎంఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. హఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ వారం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఇంట్లో ఒక్క పండగ వాతావరణం కనిపించిందన్నారు. ప్రతి ఊరువాడ ప్రతీ పల్లె పట్టణం ప్రతి వార్డు ప్రతి గల్లీ ఎక్కడ చూసినా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుతుంటే రాష్ట్రంలో ఒక్క పెద్ద పండగ వాతావరణం నెలకొందని అన్నారు. అయన పైన ప్రజలకు ఉన్న ప్రేమ ఎంతో ఈ వేడుకలు ద్వారా తెలుస్తోందన్నారు. ప్రజలు చూపిస్తున్న ప్రేమ ప్రతీ ఒక్కరి దీవెనలు ఆశీస్సులు జగనన్నపై ఎల్లవేళలా ఉండాలని, వచ్చే ఎన్నకల్లో జగనన్న కోరిక మేరకు 175 స్థానాలలో వైసిపి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



డిఎస్ఎంఎస్ ఛైర్మన్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న శిరోమణి



మాట్లాడుతున్న న్యాయమూర్తి సిహెచ్ వెంకటనాగశ్రీనివాసరావు

హిజ్రాల హక్కులపై న్యాయవిజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి -లీగల్ కర్నూలు

జాతీయ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.శ్రీనివాసరావు ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్.వెంకట నాగ శ్రీనివాసరావు బుధవారం కర్నూలు కొత్త బస్టాండ్ దగ్గర ఉన్న స్వచ్ఛంద ఆరోగ్య సంస్థలో ట్రాన్స్ జెండర్ హక్కులపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి సిహెచ్.వెంకట నాగశ్రీనివాసరావు మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ల ప్రయోజనం కోసం అందుబాటులో ఉన్న పథకాల గురించి తెలిపారు. ట్రాన్స్ జెండర్లకు ఐడి కార్డును నేషనల్ పోర్టల్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి.ఆఫీసర్ డాక్టర్ భాస్కర్ , న్యాయవాది శ్రీనివాసులు రీజినల్ కో ఆర్డినేటర్ వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా పరిషత్ కార్యాలయంలో రక్తదాన శిబిరంలో చైర్మన్ ఇ.పాపిరెడ్డి , తదితరులు

జిల్లా పరిషత్‌లో ఆటల పోటీలు, రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి 50వ జన్మదినం సందర్భంగా జిల్లా పరిషత్తు కార్యాలయంలో జిల్లా స్థాయి ఔట్ డోర్ షటిల్ పోటీలు జిల్లా పరిషత్తుచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్తు, కర్నూలు, నంద్యాల, ఆదోని డివిజన్ల సిబ్బంది తో పాటు మండల పరిషత్తు, డిఆర్‌డిఎ పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్, ఆర్‌డబ్ల్యుఎస్ గ్రామ సచివాలయ ఉద్యోగులతో "ఔట్ డోర్ షటిల్" పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 50 మంది పాల్గొన్నారని జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి తెలిపారు. రక్తదాన శిబిరం కూడా ఏర్పాటు చేశారని అందులో దాదాపు 22 మంది దాకా రక్తదానం చేశారని అన్నారు.ఆటల పోటీలలో గెలుపొందిన 8 మంది విజేతలకు ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో , ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుబ్బారెడ్డి, పరిపాలన అధికారులు , పంచాయితీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల లక్ష్యంపై ఆర్‌డిఒ అసంతృప్తి

ప్రజాశక్తి- సి బెళగల్



మాట్లాడుతున్న ఆర్‌డిఒ హరిప్రసాద్

మండలంలో జగనన్న ఇల్లు ఆశించినంత లక్ష్యం కాన రావడం లేదని ఆర్‌డిఒ హరిప్రసాద్ అసంతృప్తినీ వ్యక్తం చేశారు. బుధవారం సమీక్షించి మాట్లాడుతూ రికార్డులను తనిఖీ చేశారు. లబ్ధి దారులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి లక్ష్యంతో పనిచేయాలని లేదంటే చర్యలు తప్పవన్నారు. పేదలకు నిలువ నీడకోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున దృష్టి సారించిందని అలసత్వం వీడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివశంకర్ నాయక్, హౌసింగ్ ఎఇ సుమంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

10 వేలు ఆర్థిక సాయం : టిడిపి

ప్రజాశక్తి-వెల్దుర్తి

ఇటీవల క్రిష్ణగిరి హంద్రీనీవా కాలువలో మృతి చెందిన వెల్దుర్తి పట్టణానికి చెందిన విద్యార్థి అల్తాఫ్ హుస్సేన్ (18) కుటుంబానికి పత్తికొండ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కెయి.శ్యాంబాబు ఆదేశాల మేరకు వెల్దుర్తి మండల టిడిపి అధ్యక్షులు బలరాం గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర గౌడ్ , సుధాకర్ గౌడ్ , బజారన్న , రామచంద్ర నాయుడు , వీరభద్రుడు , ఐజయ్య , చిన్న గోపాల్ గౌడ్ , రాజా రమేష్ , సూరి పాల్గొన్నారు.

23న టిఎన్ఎస్ఎఫ్ విద్యాగ్రహ దీక్షలు

వాల్ పోస్టర్ల విడుదల

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 23 జరిగే విద్యా ఆగ్రహ దీక్షను విజయ వంతం చేయాలని టిడిపి కర్నూలు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు కోరారు. . బుధ వారం తెలుగునాడు విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షులు రామాంజినేయులు ఆధ్వర్యంలో విద్యా ఆగ్రహ దీక్ష పోస్టర్లను టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు సోమి శెట్టి వెంకటేశ్వర్లు, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమి రెడ్డి రామ గోపాల్ రెడ్డి , నాయకులు కె. వెంకట స్వామి టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజినేయులు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులను నడి రోడ్డు మీదకు తెచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. కెజి నుంచి పిజి దాకా ఉచిత విద్య అంటూ నేడు విద్యార్థులను నట్టేట ముంచి ఆత్మహత్యలకు పాల్పడేలా ఈ ప్రభుత్వం నడుచుకుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు నగర అధ్యక్షులు రాజకుమార్ నాయకులు హేమంత్ ఆదోని నియోజకవర్గ అధ్యక్షులు బెస్త జయ సూర్య టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సాయి కుమార్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

అడిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించండి

- డ్వామా పీడీ అమర్‌నాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - నందవరం



మాట్లాడుతున్న డ్వామా పీడీ అమర్‌నాథ్ రెడ్డి

ఉపాధి పనులు కావాలని అడిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలని డ్వామా పీడీ అమర్‌నాథ్ రెడ్డి ఆదేశించరు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలోని సమావేశ భవనంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధి పనులు సక్రమంగా కల్పిస్తే ప్రతి ఒక్కరూ రోజువారీగా ఉపాధి పనులకు హాజరవుతారని తెలిపారు. అందుకు గ్రామ స్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్, మేటీల సమన్వయంతో ఎపిఒ రోజువారీ పనులను పర్యవేక్షించాలన్నారు. ఉపాధి పనులు ఎక్కువగా కల్పించి, రోజువారీగా కూలీలు పెంపునకు కృషి చేయాలని తెలిపారు. ప్రతి కూలీకీ 100 రోజులు పని దినాలు పూర్తిగా వచ్చే విధంగా చూసుకొని, కూలీకి రూ.250 వచ్చే విధంగా పని కల్పించాలని ఆదేశించారు. అలాగే టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు సక్రమంగా పనులు కల్పించాలని, తక్కువ పని దినాలు కల్పిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏపీడీ అల్లిపీరా, ఎంపిడిఒ కృష్ణ మూర్తి, ఎపిఒ మాలిక్, ఇసి నూర్జహాన్ పాల్గొన్నారు.

హక్కులు కాలరాస్తే చర్యలు

- తహశీల్దార్ జయన్న - రావూస్ విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



ర్యాలీలో పాల్గొన్న తహశీల్దార్, సిబ్బంది

వినియోగదారుల హక్కులు కాలరాస్తే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ జయన్న హెచ్చరించారు. బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు పట్టణ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జయన్న మాట్లాడారు. వినియోగదారుల హక్కులను కాపాడుదామని తెలిపారు. వినియోగదారులు ఏ విషయంలోనూ రాజీ పడాల్సిన అవసరం లేదని, ఎక్కడ నష్టం వాటిల్లినా వియోగదారుల ఫోరంను ఆశ్రయించాలని చెప్పారు. వినియోగదారుల ఫోరం గురించి ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని సూచించారు. వినియోగదారుల జిల్లా కమిషన్ సభ్యులు నారాయణ రెడ్డి, నజీమా కౌశర్, జిల్లా ఇన్ఫర్మేషన్ సెంటర్ ఇన్‌ఛార్జి నదీమ్ హుస్సేన్, ప్రొటెక్షన్ సెల్ శివమోహన్ రెడ్డి, ఎమ్మిగనూరు కంజుమర్ ప్రొటెక్షన్ సెల్ రహంతుల్లా, వైస్ ప్రెసిడెంట్ గౌస్, ఆర్ఐ జెర్మియా పాల్గొన్నారు.

వీధుల్లో మురుగునీటిని వదిలితే చర్యలు

- వెల్ఫేర్ అసిస్టెంట్ నాగభూషణం

ప్రజాశక్తి-ఆలూరు



నోటీసులు ఇస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ నాగభూషణం

గ్రామంలోని వీధుల్లో సిసి రోడ్లపై మురుగునీటిని వదిలే కుటుంబాలకు బుధవారం సచివాలయ సిబ్బంది నోటీసులు జారీచేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ... మండలంలోని మనేకుర్తి గ్రామంలో వీధులగుండా సిసి రోడ్లపై మురుగు నీటిని నిబంధనలకు విరుద్ధంగా వదిలి ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్నారని తెలిపారు. పరిశుభ్రత, ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పంచాయతీరాజ్ యాక్ట్ ప్రకారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నోటీసులు ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజలు సహకరించి ప్రజారోగ్యం కోసం మురుగునీటిని వదలడం మానుకోవాలని తెలిపారు. లేకపోతే మరోసారి నోటీసులిచ్చి కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రతి రైతూ పంట నమోదు చేయించుకోవాలి

- ఎఒ శివ శంకర్

ప్రజాశక్తి - హాలహర్వి



మాట్లాడుతున్న ఎఒ శివశంకర్

ప్రతి రైతూ రబీ పంటలను ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోవాలని ఎఒ శివశంకర్ తెలిపారు. బుధవారం మండలంలోని విరుపాపురం, బిలేహాళ్ రైతు భరోసా కేంద్రాలను సందర్శించారు. శనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. శనగ పంటను శనగపచ్చ పురుగు ఆశిస్తే రెండు గ్రాములు ఆసిఫేట్ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ప్రతి రైతూ రబి సీజన్‌లో పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందుతాయని చెప్పారు. గ్రామ వ్యవసాయ సహాయకులు రాజేంద్ర, వెంకటలక్ష్మి, ఎఇఒ హనుమప్ప పాల్గొన్నారు.

రాత్రి వేళల్లో గస్తీ ముమ్మరం చేయాలి

- ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

ప్రజాశక్తి - ఆదోని



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

ఆదోని పరిసర ప్రాంతాల్లో దొంగతనాలు జరగకుండా రాత్రి వేళల్లో పోలీసు గస్తీ ముమ్మరం చేయాలని ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశించారు. బుధవారం ఆదోని డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కర్ణాటక సరిహద్దు ప్రాంతాలు దగ్గర్లో ఉండడం వల్ల కర్ణాటక మద్యం రవాణాకు అనుకూలంగా ఉందని తెలిపారు. అక్రమ మద్యంపై గట్టి నిఘా ఉంచి నిరోధించాలని ఆదేశించారు. నేర నియంత్రణకు నిఘా ఉంచాలని, ఎప్పటికప్పుడు పోలీసులకు ఆదేశాలిస్తూ అప్రమత్తంగా ఉండేలా చూడాలని తెలిపారు. నేరాల నియంత్రణకు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. యుఐ కేసులు, రోడ్డు ప్రమాదాలు, ప్రాపర్టీ కేసుల పురోగతిపై సమీక్షించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అక్రమ మద్యంపై గట్టి నిఘా ఉంచాలన్నారు. ట్రయల్ కేసుల్లో సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ట్రయల్ కేసుల్లో డీఎస్పీకి 5 కేసులు, సిఐలకు 10 కేసులు, ఎస్ఐలకు 15 కేసుల చొప్పున మానిటరింగ్ చేస్తూ పరిష్కరించాలని తెలిపారు. పోలీసు స్టేషన్ల పరిధిలో రాత్రి పూట గస్తీలను పెంచాలన్నారు. ఆదోని డీఎస్పీ వినోద్ కుమార్, సిఐలు విక్రమసింహా, మహేశ్వర రెడ్డి, మంజునాథ్, భాస్కర్, ఎరిషావలీ, పార్థసారధి, శ్రీనివాస నాయక్, ఈశ్వరయ్య, మధుసూదన్ రావు ఉన్నారు.



ఎస్ఎఫ్ఐ నూతన కార్యవర్గం

విద్యారంగ సమస్యలపై పోరాటాలు

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా

ప్రజాశక్తి - ఆదోని

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలకు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా కోరారు. బుధవారం పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నూతన విద్యా విధానం, ఎయిడెడ్ విద్యా సంస్థల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం 18 మంది సభ్యులతో నూతన పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భరత్, కార్యదర్శిగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా గౌస్, వెంకటేష్, సహాయ కార్యదర్శులుగా గణేష్, రామ్ నాయుడు, రవితేజతోపాటు 13 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు రాజు, గణేష్, రాజు, ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

జగన్ ముఖ్యమంత్రి కావడమే మన ఖర్మ

- టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి - నందవరం



మాట్లాడుతున్న టిడిపి నాయకులు రైస్ మిల్లు నారాయణరెడ్డి

జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడమే రాష్ట్ర ప్రజలు చేసుకున్న ఖర్మ అని టిడిపి నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి, పెద్దకొత్తిలి ఆదిశేషు, మిట్టా సోమాపురం వీరేష్, మాచాపురం బడేసాబ్ విమర్శించారు. బుధవారం మండలంలోని హాలహర్వి, మిట్టాసోమాపురం, పెద్దకొత్తిలి గ్రామాల్లో 'ఇదేం ఖర్మ' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి గ్రామంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. రామలింగడు, కృష్ణ, సోమన్న, హనుమంతు, నాగరాజు పాల్గొన్నారు.

షేక్ ఇబ్రహీం హత్య నిందితులను శిక్షించాలి : టిడిపి



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

పల్నాడు జిల్లాలో టిడిపి మైనారిటీ నాయకులు షేక్ ఇబ్రహీంను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని టిడిపి మైనార్టీ సెల్ మండల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం గోనెగండ్లలోని టిడిపి కార్యాలయంలో జిల్లా మైనార్టీ సెల్ నాయకులు బేతాళ బడేసాహెబ్, నియోజకవర్గ మైనారిటీ నాయకులు అచ్చుగట్ల ఫక్రుద్దీన్, మిన్నెల్లా మాట్లాడారు. పల్నాడు జిల్లా నరసారావుపేటలో టిడిపి మైనార్టీ నాయకులు షేక్ ఇబ్రహీంను హత్య చేయడం అత్యంత హేయమైన చర్య అని, ఈ చర్య పల్నాడులో దుస్థితికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ హత్య వెనుక ఉన్న నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎన్‌వి.రామాంజనేయులు, మదీనా, రాంపురం రంజాన్, పింజరి నూరా, రజ్జబ్, రహంతుల్లా పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి

- ఎంటిఎఫ్ ప్రధాన కార్యదర్శి బసవరాజు

ప్రజాశక్తి - ఆదోని

మున్సిపల్ ఉపాధ్యాయుల వార్షిక ఇంక్రిమెంట్లను వెంటనే మంజూరు చేయాలని ఎంటిఎఫ్ ప్రధాన కార్యదర్శి జంగం బసవరాజు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఎంటిఎఫ్ కార్యాలయంలో ఆర్థిక కార్యదర్శి కోటన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నవంబర్‌లో దాదాపు 80 మంది ఉపాధ్యాయులు వార్షిక ఇంక్రిమెంట్ లేకుండానే జీతాన్ని పొందారని తెలిపారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని ప్రభుత్వం జిఒ 180 ఉత్తర్వులు ఇచ్చిందని చెప్పారు. ఒక్క ఆదోని పురపాలక సంఘంలో పనిచేసే మున్సిపల్ ఉపాధ్యాయులకు నవంబర్, డిసెంబర్‌లో వార్షిక ఇంక్రిమెంట్లను చేసే విషయంలో స్పష్టత లేకపోవడం శోచనీయమన్నారు. అధికారులు సమన్వయంతో వ్యవహరించి మున్సిపల్ ఉపాధ్యాయులకు వార్షిక ఇంక్రిమెంట్లను మంజూరు చేయాలని కోరారు. నాయకులు దస్తగిరి, మద్దయ్య, బడుగు బసవరాజు, చంద్రమౌళి, ప్రతాప్ రెడ్డి, సాల్మన్ రాజ్, సురేష్ కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బసవరాజు

మరో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కౌతాళం



కర్ణాటకలోని సిరుగుప్ప తాలూకా పరిధిలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి... కౌతాళం గ్రామానికి చెందిన రాఘవేంద్ర (రాగప్ప) బళ్లారి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వరి నారు కోసం వెళ్లి వస్తున్న సమయంలో ద్విచక్ర వాహనాలు ఢీకొని ఉరుకుంద గ్రామానికి చెందిన ఈరన్న అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన ఇద్దరిని బళ్లారి ఆస్పత్రికి తరలించారు. మరో వ్యక్తి మృతి చెందడంతో కౌతాళంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE: ADONI
OS. No: 169/2020

Between:
M. Sreedhar Reddy. ...Plaintiff
Versus
CT. Zizamuddin, died by his legal heirs. ...Defendants

Summons on Defendants

To,
1. Smt Nurunnisha Begum W/o late Nizamuddin, 45 years
2. Tahreen D/o late Nizamuddin, major, Home maker.
3. Sana D/o late Nizamuddin, major, Home maker

All are resident of # 16-68/41. Basapuram road, Adoni

Take notice that plaintiff herein initially filed above suit against the deceased Nizamuddin who borrowed the amount Rs 11,00,000-00 from the plaintiff on 03.3.2018 and fell due in repaying the amount and since he died, you being legal heirs of the deceased Nizamuddin are in possession and enjoyment of his estate as such you are added is defendants in his place making liable to pay the suit amount. You are her by informed through this publication to appear either in person or through your counsel before this Honorable court on 30.1.2023 at 10-30 a.m. to reply along with the documents intends to rely upon if any, in the above suit claim, failing which you will be set ex-parte.

By order of this Honorable court.
Hearing dt :30-1-2023

P.Madhusudhan Reddy,
Advocate for plaintiff,
Adoni.

ఘనంగా దేవర ఉత్సవాలు...

- టిడిపి, వైసిపి నాయకులకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని కరణి, తిప్పలదొడ్డి, గుడికంబాలి, నది చాగి, మేలిగనూర్, కాత్రికి గ్రామాల్లో మారికాంబ దేవి గ్రామ దేవత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు కుంభాలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతకు పూజలు నిర్వహించారు. పంటలు బాగా పండాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని పూజలు నిర్వహించారు. ప్రతి ఇంటికీ బంధువులు భారీగా తరలి రావడంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది. ఆయా గ్రామాల్లో వైసిపి, టిడిపి నాయకుల ఫ్లెక్సీలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.



దేవర ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు

నాయకులకు ఘన సన్మానం : దేవర ఉత్సవాలకు తరలివచ్చిన వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్ రెడ్డి, మండల నాయకులు అత్రి గౌడ్, దేశాయ్ ప్రహ్లాదాచారి, ఉరుకుంద ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ నాగరాజు గౌడ్, ఏకం రెడ్డి తదితరులకు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. దేవాలయాల్లో పూజలను నిర్వహించారు. టిడిపి మంత్రాలయం సీనియర్ నాయకులు ఉలిగయ్య, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ నాయుడుకు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. టిడిపి జిల్లా కార్యదర్శి దివాకర్ రెడ్డి, మండల నాయకులు చెన్న బసప్ప, కోట్రేష్ గౌడ్, వెంకటపతి రాజు సన్మానించారు. అనంతరం దేవాలయాల్లో పూజలు చేశారు.

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT AT HYDERABAD.
O.S.No.1718 of 2021

Between:
Union Bank of India,
[A Govt. of India undertaking]
[formerly]Andhra Bank
rep.by Manager, Credit Card Division
Head Office, Koti, Sultan Bazar,
Hyderabad.
...Plaintiff.

And

Mr.R.Sesha Reddy,
S/o Mr.R.V.Subba Reddy, H.no. 3-728,
Ramapuram Village, Owk Mandal,
Banaganapalli, Kurnool – 518122.
.Defendant

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No 1718 Of 2021 on the file of Hon'ble IX Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs.Rs.2,00,539.43 pertaining to your credit card. You are therefore directed to appear in person or through Advocate on 30.12.2022 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]
M.V.Nagaraj.
V.V.S.Annaram
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18, Chikkadapalli,
Hyderabad.
Cell:98496-66587


క్రాస్ కంట్రీ ఈవెంట్‌లో రావూస్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో బిఎ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వెంకటేష్ క్రాస్ కంట్రీ 10 కిలోమీటర్ల ఈవెంట్ జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 24న ఒంగోలులో జరిగే రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ ఈవెంట్‌కు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వెంకటేష్‌ను కళాశాల సిఇఒ తిరుమలరెడ్డి, సిఒఒ సుజనారెడ్డి, వాయామ అధ్యాపకులు ధనుంజయ, గోవిందులు బుధవారం ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



ప్రజాశక్తి - పెద్దకడబూరు

పెద్దకడబూరు మండలం మీటింగ్ హాలులో ఉపాధి హామీ చట్టం సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిఎస్ఐ పాస్టర్ ముత్తు మనోహర్, వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పురుషోత్తం రెడ్డి, స్టేట్ ఆర్‌అండ్‌బి కమిటీ మెంబర్ చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పరమేశప్ప, ఎంపిడిఒ వెంకట రమణప్ప, సర్పంచి రామాంజనేయులు, వైస్ సర్పంచి విహేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్, నాయకులు, రవిచంద్ర రెడ్డి, గజేంద్ర రెడ్డి, ఈరన్న పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని సెయింట్ ఆంటోనియో ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధవారం ఘనంగా సపోజ్ క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు. స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ జాన్ డేవిడ్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఫాదర్ బాల ఏసు, ప్రిన్సిపల్ సిస్టర్ భారతి ఉన్నారు.

జగన్ ప్రజాదరణ ఉన్న నాయకులు

- వైసిపి సీనియర్ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి
- ఘనంగా ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు



ఎమ్మిగనూరులో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి




మంత్రాలయంలో కేక్ కట్ చేస్తున్న ప్రదీప్ రెడ్డి




ఆదోనిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తిరుగులేని ప్రజాదరణ గల నాయకులని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి మున్సిపల్ ఓపెన్ థియేటర్‌లో ముగ్గుల పోటీలను ప్రారంభించారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన వారికి పండ్ల రసం అందజేశారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ కెఎస్.రఘు, వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య, ప్రధాన కార్యదర్శి బసరకోడు వీరేంద్ర, కోశాధికారి తారా రాజశేఖర్, అధికార ప్రతినిధి కె.సునీల్ కుమార్, టౌన్ బ్యాంకు ఛైర్మన్ యుకె.రాజశేఖర్, కో ఆపరేటివ్ స్టోర్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, అధ్యక్షులు హేమలత పాల్గొన్నారు. **మంత్రాలయం** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వైసిపి రాష్ట్ర యువజన విభాగం నాయకులు వై.ప్రదీప్ రెడ్డి విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి విద్యార్థినులకు తినిపించారు. వైసిపి మండల ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి భీమయ్య, ఉప సర్పంచి హోటల్ పరమేష్ స్వామి, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఎంపిటిసి జి.వెంకటేష్, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైసిపి పట్టణ ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, మాజీ ఉప సర్పంచి గోర్కల్ కృష్ణస్వామి, నాయకులు జనార్ధన్ రెడ్డి, ఎంఇఒ మొహీనుద్దీన్, ఎస్ఐ వేణుగోపాల్ రాజు, ప్రధానోపాధ్యాయులు హంపయ్య పాల్గొన్నారు. **చిప్పగిరి**లో గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మంత్రి తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయి, వారిచేత కేక్ కట్ చేసిన అనంతరం నాయకులను గజమాలతో సన్మానించారు. అనంతరం రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరగట్టు ఆలయ ఛైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, ఎంపిపి జూటూరు హేమలత, గుమ్మనూరు నారాయణ, వైసిపి యువ నాయకులు జూటూరు మారయ్య మాట్లాడారు. వైస్ ఎంపిపిలు నరసింహులు, పద్మావతి, సీనియర్ నాయకులు విక్రాంత రెడ్డి, సర్పంచులు గోవిందరాజులు, నీలకంఠ, భీమా, లక్ష్మీదేవి, రమాదేవి, ఎంపిటిసిలు ధర్మేంద్ర, సుంకన్న, భీమ లింగ, వైసిపి బీసీ నాయకులు రంగస్వామి, తిమ్మాపురం హేమంత్, షేకన్న, రాజన్న, సతీష్, గుంతకల్లు సూరి, జన విజ్ఞాన వేదిక హరి యాదవ్ పాల్గొన్నారు. అలాగే చిప్పగిరి బంబం స్వామి దర్గా సమీపంలో జడ్‌పిటిసి విరుపాక్షి ఆధ్వర్యంలో జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు సమక్షంలో జడ్‌పిటిసి విరుపాక్షి భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం యువత, విద్యార్థులు రక్తదానం చేశారు. అన్నదానం చేపట్టారు. ఉప సర్పంచి పెద్ద పెద్దయ్య, మాజీ కన్వీనర్ ఓబులేసు, మాజీ ఎంపిటిసి మల్లికార్జున, జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు రామాంజనేయులు, మండల వాల్మీకి సంఘం అధ్యక్షులు లోకనాథ్, వైసిపి నాయకులు నాగప్ప, శ్రీరాములు, వెంకటేష్ బివిఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. **గోనెగండ్ల**లో వైస్ ఎంపిపి టి.రమణి కుమారి భర్త టి.మురళీ నాయుడు ఆధ్వర్యంలో ఆయన నివాసంలో భారీ కేక్ కట్ చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటాన్ని ఊరేగిస్తూ బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. అలాగే మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ ఎస్‌బి.మన్సూర్, వైసిపి మండల కన్వీనర్ దొరబాబు నాయుడు, సింగిల్ విండో ప్రెసిడెంట్ కాశీరెడ్డి, తిప్పనూరు గ్రామ నాయకులు పెద్దారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ సర్కిల్ వద్ద వైఎస్.రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం గోనెగండ్ల ప్రభుత్వాస్పత్రిలో రోగులకు, వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు, పాలు పంపిణీ చేశారు. వైసిపి నాయకులు మేకల మునెప్ప, డాక్టర్ శివ పద్మనాభం, రంగన్న నాయుడు, చికెన్ రాజా, అల్లబండ గౌస్, పెయింట్ రెహమాన్, మునెప్ప పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. నాయకులు జయమనోజ్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ మధుసూదన్, వెల్లాల మధుసూదన్‌శర్మ, కౌన్సిలర్ సందీప్ రెడ్డి పాల్గొన్నారు. **దేవనకొండ**లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి, నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. జడ్‌పిటిసి రామకృష్ణ, మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, మండల నాయకులు దివాకర్ నాయుడు, హంపి రెడ్డి, ప్రేమనాథ్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, రాజారెడ్డి, నారాయణరెడ్డి, చిట్టెం చిన్నయ్య, మెడికల్ శేఖర్, కరివేముల వీరేష్, కాకర్ల శాంతి కుమార్, కొట్టాల గఫూర్, మద్దిలేటి, కో కన్వీనర్ కబీర్ దాస్, కోఆప్షన్ సభ్యులు జుబేర్, ఓబులేసు, హరిచంద్ర, ఆటో మల్లి, అంపయ్య పాల్గొన్నారు. **కౌతాళం**లోని వైసిపి కార్యాలయం ముందు దేశాయ్ ప్రహ్లాదాచారి ఆధ్వర్యంలో వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, సర్పంచి పాల్ దినకరన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పాఠశాలలో విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు. మండలంలోని కుంభాలనూర్ క్యాంపు పాఠశాలలో వైసిపి శేషారావు కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. ఉప సర్పంచి తిక్కయ్య, మాజీ సర్పంచి అవతారం, చౌదరి బసవరాజ్, వడ్డే రాముడు, ఇద్రూస్ బాష, రాజా అహ్మద్, నరసింహ పాల్గొన్నారు. **నందవరం**లో పంచాయతీ కార్యదర్శి రంగనాయకులు ఆధ్వర్యంలో సర్పంచి సావిత్రి, కనకవీడు గ్రామంలో వైసిపి సీనియర్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, సర్పంచి మద్దేశ్వరి ఆధ్వర్యంలో వైస్ ఎంపిపి నడిపి షేక్ సాహెబ్, వెంకట్రాముడు, హరిశ్చంద్ర, తిమ్మప్ప, శివన్న, ఈరన్న, టి.సోములగూడూరులో వెంకటేశ్వర రెడ్డి, ముగతిలో సర్పంచి విరుపాక్షి రెడ్డి ఆధ్వర్యంలో, రాయచోటిలో నరసింహారెడ్డి, ప్రభాకర్, హాలహర్విలో సర్పంచి మునెమ్మ, వైసిపి నాయకులు తిమ్మప్ప ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. **ఎమ్మిగనూరు (రూరల్)** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గొల్ల కేశన్న, ఎంపిడిఒ బంగారమ్మ కేక్ కట్ చేశారు. ఎపిఒ, కంప్యూటర్ ఆపరేటర్ నరసప్ప, రఘు పాల్గొన్నారు.



చిప్పగిరిలో...







గోనెగండ్లలో...



దేవనకొండలో...



నందవరంలో మొక్కలు నాటుతున్న లక్ష్మీకాంత్ రెడ్డి



కౌతాళంలో...

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు : ఆదోని
S.O.P.No.16/2022

Between:
హరిజన శ్యామలమ్మ,
D/o లేట్ హెచ్. భగవంతమ్మ
Hindu, Resident of H.No.1-60,
చెట్నీహల్లి గ్రామం, మంత్రాలయం మండలం,
కర్నూలు జిల్లా. ...పిటీషనర్
To whomsoever it may concern. ...రెస్పాండెంట్

To

జనరల్ నోటీసు టు పబ్లిక్

జనరల్ నోటీస్ టు పబ్లిక్

ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయడమేమనగా, పై తెలిపిన పిటీషనరుకు తల్లి అయిన హెచ్, భగవంతమ్మ W/o లేట్ బి.జాన్ మిచ్చల్ గారు క్రింద కనపరచిన షెడ్యూలు దాఖల పెన్షన్ అమౌంట్ రూ.64,598/- అకౌంట్ నెం. 11296403793, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మంత్రాలయం బ్రాంచ్ నందు పిటీషనర్ తల్లిగారు అయిన హెచ్. భగవంతమ్మ పేరు మీద వున్నది. పిటీషన్ తండ్రిగారైన బి.జాన్ మిచ్చల్ గారు సౌత్ సెంట్రల్ రైల్వేలో పని చేస్తు 12-04-1996 తేదీన మరణించినారు, నామినీగా వున్న భార్య అయిన హెచ్, భగవంతమ్మ పేరు మీద పెన్షన్ అమౌంట్ పై తెలిపిన బ్యాంకులో వున్నది. పిటీషనర్ తల్లిగారైన హెచ్. భగవంతమ్మ గారు తేది: 07-08-2021న మరణించినారు. వీరికి పై తెలిపిన పిటీషనర్ అయిన హరిజన శ్యామలమ్మ కూతురు మాత్రమే వారసురాలిగా వున్నది. కావున, పై మొత్తమును తీసుకొనుటకు పై కోర్టులో సక్సెషన్ సర్టిఫికెట్ (Succession Certificate) కొరకు అర్జీ దాఖలు చేసినారు. కావున, ఎవ్వరికైన ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టు ముందు తేది:22-12-2022 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు ముందు స్వంతంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపవచ్చును. ఎవ్వరూ హాజరు కాని యెడల పై కోర్టు వారు కేసును పిటీషనర్ పరముగా తీర్మానము చేయుదురు.

SCHEDULE

Pension amount of Rs.64.598/- is lying in State Bank of India, Mantralayam Branch in S.B.. Account No.11296403793 which belongs to the deceased mother of the petitioner by name H.Bhagavanthamma.

//కోర్టు వారి ఆర్డరు మేరకు //

వాయిదా తేది : 22-12-2022

ఎస్.అంజనప్ప,
పిటీషనర్ తరఫు వకీలు,
ఆదోని-518301.
సెల్ :9346814659

పరీక్ష గడువు మూడు నెలలకు పెంచాలి

ప్రజాశకి-కర్నూలు కలెక్టరేట్

ఎస్ఐ కానిస్టేబుల్ పరీక్ష గడువును మూడు నెలలకు పెంచాలని ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేంద్ర బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కర్నూలులో ఆ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి నిరుద్యోగులను మోసగించారన్నారు. ఇప్పుడు విడుదల చేసిన ఎస్ఐ కానిస్టేబుల్ నోటిఫికేషన్‌లో వయోపరిమితి కూడా పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు దినేష్, రామ్, దివాకర్, లాజారస్, నరేష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

డిసిఎంఎస్ కార్యాలయంలో సిఎం జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్: డిసిఎంఎస్ కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు డిసిఎంఎస్ చైర్మన్ దంపతులు సిహెచ్ శిరోమణి మద్దయ్య, ఆధ్వర్యంలో కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ. హఫీజ్ ఖాన్ ముఖ్యంగా అతిథిగా హాజరై కార్యాలయం ప్రాంగణంలో కేకును కట్ చేశారు. అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. పలువురు వైసిపి నాయకులు, డిసిఎంఎస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-పత్తికొండ : ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని పత్తికొండ వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కేక్ కటింగ్ చేశారు. అంతకు ముందు వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీరామ హాస్పిటల్ ఎండి నీలకంఠ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ప్రారంభించారు. కళాశాల మైదానంలో ఎంపిపి నారాయణదాసు ఆధ్వర్యంలో నియోజక వర్గ కబడ్డీ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. వైసిపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, మండల కన్వీనర్ కారం నాగరాజు, బనగాని శ్రీనివాసులు కార్యకర్తలు పాల్గొన్నారు. జగన్ జన్మదినం సందర్భంగా మాజీ ఎంపిపి నాగరత్నమ్మ , కెడిసిసి సొసైటీ మాజీ చైర్మన్ రామచంద్రరెడ్డి పాల్గొన్నారు.

కాటికాపరులకు కన్నీటి కష్టాలు ఇంకెన్నాళ్లు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : స్మశానాల్లో గుంతలు తీస్తూ కాటికాపరులుగా పనిచేస్తున్న వారి కన్నీటి కష్టాలు ఇంకెన్నాళ్లని, హక్కుల సాధన కోసం వృత్తిదారులంతా ఐక్యమై గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి దాకా ఉద్యమిద్దామని కెజిబిఎస్ జిల్లా కార్యదర్శి ఎన్‌జి.కృష్ణ కోరారు. బుధవారం కర్నూలు కెకె.భవన్‌లో కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం జిల్లా కమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. ఆనంద్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి కెజిబిఎస్ జిల్లా కార్యదర్శి ఎన్‌జి.కృష్ణ, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్. రాధాకష్ణ మాట్లాడారు. ముందుగా ఈమధ్య కాలంలో గుండెపోటుతో మరణించిన కెజిబిఎస్ పెద్ద కడుబూరు మండల కార్యదర్శి అయ్యప్ప,



సమావేశంలో మాట్లాడుతున్న కెజిబిఎస్ జిల్లా కార్యదర్శి కృష్ణ

గోనెగండ్ల మండలం, ఎర్రబాడు గ్రామ నాయకులు కరుణాకర్‌లకు సంతాపం తెలిపారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తాతల తండ్రుల నాటి నుండి స్మశానంలో పని చేస్తున్నా హక్కులు దక్కకుండానే, మన కాటికాపరులు ఇంకెంత మంది అర్ధాంతరంగా తనువు చాలించి బలి కావా లన్నారు. మన వృత్తిని వత్తిగా గుర్తించడానికి పాలకులకు ఇంకెన్ని రోజులుకావాలన్నారు. ఎలాంటి హక్కులు లేక, నిర్లిప్తతతో ఉన్న మన సమూహాన్ని తట్టి లేపా లన్నారు. మరింత ఐక్యంగా ఉద్యమించేందుకు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి దాకా 2023 జనవరి 2 నుండి ఉద్యమ నిర్మాణాన్ని, కార్యాచరణను బలంగా చేపట్టాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మామిడికాయల రాజు, కాటికాపరి గుంతలుతీసే బేగరుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆదోని యువరాజు, గోనెగండ్ల మునిస్వామి, జిల్లా సహాయ కార్యదర్శులు కౌతాళం వీరేష్ , నందవరం పూజారి నాగప్ప, కోసిగి ఆర్.దిలీప్, జిల్లా కమిటి సభ్యులు మాట్లాడారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

గ్రామాల్లో అక్రమంగా ఎసుకను తరలిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని కర్నూలు తాలూకా ఎస్ఐ వై.జగన్ హెచ్చరించారు. బుధవారం కర్నూలు మండలంలోని నిర్జూరు, మునగాలపాడు, పంచలింగాల గ్రామాల్లో స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు సదరు గ్రామాల్లో ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. అక్రమంగా ఇసుకను తరలిస్తూ పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేయడమే కాకుండా వాహన యజమానితో పాటు డ్రైవర్ పై కూడా కేసులు నమోదు చేస్తామని, అవసరమైతే పిడి యాక్ట్ కూడా ప్రయోగిస్తామని హెచ్చరించారు.

హంద్రీనీవాలో సత్యనారాయణకు డ్రాయింగ్ పవర్స్ ఇవ్వాలి

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ధర్నా

ప్రజాశక్తి కర్నూలు అగ్రికల్చర్ : హంద్రీనీవా సర్కిల్ కార్యాలయంలో ఎన్‌టిపిఎగా పనిచేస్తున్న బి. సత్యనారాయణకు తొలగించిన డ్రాయింగ్ పవర్స్‌ను తక్షణమే పునరుద్ధరించాలని ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షుడు బంగి శ్రీధర్ డిమాండ్ చేశారు. హంద్రీనీవా సుజల స్రవంతి సూపరింటెండెంట్ ఇంజనీర్ డి. రామగోపాల్ వైఖరికి నిరసనగా ఆ కార్యాలయం ఆవరణంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) ధర్నా నిర్వహించింది. తనకు లేని అధికారంతో ఉద్యోగులపై ఏకపక్ష నిర్ణయాలతో ఎస్ఇ రామగోపాల్ మొండి వైఖరితో ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఎన్‌టిపిఎ సత్యనారాయణకు తొలగించిన డిడిఓ అధికారాలను వారం రోజుల్లోగా తిరిగి ఇవ్వకపోతే విజయవాడ హెడ్ ఆఫీస్ నందు ధర్నా నిర్వహిస్తామని సిటీ అధ్యక్షులు గద్వాల కష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎం.నరసింహులు, సురేష్ బాబు, బందె నవాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, నల్లమల శ్రీనివాసులు, రాజ్ కుమార్, డిఎస్ మూర్తి, తదితరులు ఎస్ ఇ వైఖరిని ఖండించారు. ఈ ధర్నాకు ఏపీజీఈఏ ఎపిజిఇఎ నాయకులు, ఇరిగేషన్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షుడు బంగి శ్రీధర్


కోడుమూరులో క్రీడలను ప్రారంభిస్తున్న వైసిపి నాయకులు

కోడుమూరులో జగనన్న క్రీడా సంబరాలు ప్రారంభం

ప్రజాశక్తి-కోడుమూరు

కోడుమూరు. కోడుమూరు మండలంలో సోమవారం జగనన్న క్రీడా సంబరాలు ప్రారంరంభమయ్యాయి. కోడుమూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వైసిపి నాయకులు లాయర్ ప్రభాకర్, ప్రతాప్ రెడ్డిలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాస యాదవ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా లాయర్ ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రోత్సహంతో, కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ ఆధ్వర్యంలో జగనన్న క్రీడా సంబరాలు ప్రారంభం కావటం సంతోషకరమని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. విద్యార్థి దశ నుండే క్రీడలో పాల్గొనేటట్లు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైసిపి నాయకులు ఏకాంబరం, గోవిందు, వ్యాయమ ఉపాధ్యాయులు చంద్రమోహన్, రామచంద్రుడు, గాజుల కృష్ణమోహన్, శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఢిల్లీ ఎపి భవన్‌లో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న ఎంపీలు

ఢిల్లీలో జగన్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఢిల్లీ ఎపి భవన్‌లోని డాక్టర్‌బిఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పార్టీ లోక్‌సభ పక్ష నేత పివి.మిధున్ రెడ్డి, విజయసాయిరెడ్డి ,కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, సహచర పార్టీ ఎంపిలు పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న కెవిఆర్ విద్యార్థులు, అధ్యాపకులు

కెవిఆర్ విద్యార్థులు రక్తదానం

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కెవిఆర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు రక్తదానం చేశారు. పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలోని ముద్దులకు అన్నదానం నిర్వహించారు. రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లోని నిరాశ్రయులకు కూడా అన్నం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరాశాంతి, వైస్ ప్రిన్సిపల్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్స్ జయలక్ష్మి, డాక్టర్ బాశెట్టి లత, ఇమ్మాన్యూల్, జి.మహబూబాద్‌బాషా, ఇతర అధ్యాపకబృందం పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం: ఎఇ

ప్రజాశక్తి- వెల్దుర్తి

గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు లైన్ల అభివృద్ధి పనుల్లో భాగంగా అల్లు గుండు ఫీడర్ పరిధిలోని అల్లు గుండు, బొమ్మిరెడ్డిపల్లి ,మల్లేపల్లి, నార్లపురం మరియు వెల్దుర్తి టౌన్ ఫీడర్ పరిధిలోని చెరుకులపాడు రహదారి నుండి నార్లాపురం వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రాఘవేంద్ర ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అల్లు గుండు ఫీడర్ రైతు వినియోగదారులకు 3 ఫేస్ వ్యవసాయ విద్యుత్తు ఉదయం మూడు గంటల నుంచి 10 గంటల వరకు , సాయంత్రం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు ఉంటుందని , వినియోగదారులు సహకరించగలరని ఎఇ కోరారు.


జగన్ జన్మదినం సందర్భంగా తుగ్గలిలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళ్లు అర్పిస్తున్న నేతలు

ఘనంగా సిఎం జగన్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-తుగ్గలి : తుగ్గలి లో ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైసిపి సీనియర్ నాయకులు తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు తుగ్గలి లోనే వైసిపి విగ్రహానికి పూలమాలవేసి ఈ వేడుక జన్మదిన వేడుకలను ప్రారంభించారు. వివిధ గ్రామాల నుండి భారీగా వచ్చిన వైసిపి నాయకులు, కార్యకర్తలు కష్ణాపురం అడవులలో వెలిసిన ఆంజనేయస్వామి ఆలయం వరకు పాదయాత్రగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కిష్టాపురం అడవులలో వెలిసిన ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదల దేవుడు వైఎస్. జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలోనే కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తూ పేదల హదయాల్లో జగన్మోహన్ రెడ్డి నిలిచారన్నారు. నాయకులు రామచంద్రారెడ్డి పార్టీ మండల కన్వీనర్ జిట్టా నగేష్ యాదవ్, వక్స్ బోర్డ్ డైరెక్టర్ టిఎండి హుసేని, జడ్పిటిసి పులికొండ నాయక్, వైస్ ఎంపిపి ఎర్ర నాగప్ప, మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ భాషా, ఎంపిటిసిరాజు పాల్గొన్నారు.



పోచమి రెడ్డి సేవాదళ్ కుటుంబ సభ్యులకు జీవిత బీమా

ప్రజాశక్తి -పత్తికొండ: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పత్తికొండ తిరుమల తిరుపతి కళ్యాణమండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేల మంది ప్రజలు అభిమానులు కార్యకర్తలు అనూహ్య రీతిలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజలు అభిమానులు కార్యకర్తలు వైఎస్. జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినాన్ని పురస్కరించుకొని సేవాదళ్ కుటుంబ సభ్యులకు ప్రతి ఇంటికి రూ. 4 లక్షల జగనన్న భీమాను పోచిమిరెడ్డి కుటుంబ సభ్యులకు ఉచితంగా అందజేశారు. సేవాదళ్ చూపిస్తున్న అభిమానాన్ని కొనియాడారు. ఇకపై ప్రతి మండలంలో ఒక పోచిమిరెడ్డి సేవాదళ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు అనిత, సరోజ, దేవరగట్టు లక్ష్మి, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

పకడ్బందీగా భూసర్వే : తహశీల్దార్

ప్రజాశక్తి-పత్తికొండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూముల రీసర్వేను పక్కడ్బందీగా చేపట్టి ఖచ్చితమైన రికార్డులను రూపొందించాలని పత్తికొండ తహశీల్దార్ విష్ణు ప్రసాద్ అన్నారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ పత్తికొండ మండలంలోని 11 గ్రామాలలోని దేవనబండ గ్రామంలో భూ సర్వే పూర్తి చేశామని అన్నారు. 10 గ్రామాలలో భూ సర్వే కొనసాగుతుంది అన్నారు. గ్రామంలోని వీఆర్వో, విలేజ్ సర్వే, తలారి కలిసి భూములను సర్వే చేసి రైతులకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. రైతులు భూ సర్వే సహకరించాలని కోరారు.

'శ్రీశైలం' నిర్వాసితులకు ఉద్యోగాలేవీ?

- ఏళ్లు గడిచినా దక్కని న్యాయం
- ఇప్పటి వరకూ 1460 అర్జీలు

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

సుమారు 66 గ్రామాల్లో దాదాపు లక్ష ఎకరాలు శ్రీశైలం ప్రాజెక్టు కింద భూమి మునిగిపోయింది. సాగునీరు, విద్యుదుత్పత్తి ద్వారా రాష్ట్రానికి మేలు చేసిన ఈ జలాశయం వల్ల నిర్వాసితులైన వారిలో కొందరికి ఇప్పటికీ పూర్తి న్యాయం జరగలేదు. శ్రీశైలం వద్ద కృష్ణా నదిపై 1963లో జలాశయం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 44 రెవెన్యూ గ్రామాలు, 22 మజరా గ్రామాల ప్రజలు నిర్వాసితులయ్యారు. పరిహారం కోసం 1982 నుంచి ఉద్యమాలు చేపట్టారు. ప్రభుత్వం 1986లో జిఒ నంబరు 98ని జారీ చేసింది. దీని ప్రకారం మొదటి జాబితాలో 965 మంది అర్హులు ఉన్నట్లు తేల్చింది. 2012లో అర్హులైన వారికి అవుట్ సోర్సింగ్ కింద లస్కర్ ఉద్యోగాలు ఇచ్చింది. చంద్రబాబు పాలనలో రెండో జాబితాను రూపొందించారు. దీనిప్రకారం మరో 674 మంది అర్హులున్నట్లు తేలింది. వీరికి న్యాయం జరగలేదు. దీంతో, 2019 సెప్టెంబరు తొమ్మిదో తేదీ నుంచి 102 రోజులు నందికొట్కూరులోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్ష చేశారు. దీక్ష 60వ రోజున అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ శ్రీశైలం నుంచి కర్నూలుకు వెళ్తుండగా ఆయన కారును నిర్వాసితులు అడ్డుకున్నారు. అయినా, వారికి స్పష్టమైన హామీ ఇవ్వకుండా ఆయన అక్కడి నుంచి జారుకున్నారు. దీక్ష కొనసాగితే సమస్య తీవ్రతరం అవుతుందని నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ రంగంలోకి దిగారు. ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి దీక్ష విరమింపజేశారు. అయినా, ఇప్పటికీ ఉద్యోగాలు ఇవ్వలేదు. ప్యాకేజీకి ఒప్పుకుంటే ఒక్కొక్కరికి రూ.5 లక్షలు ఇస్తామని వైసిపి ప్రభుత్వం చెబుతోంది. నిర్వాసితులు అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల వైపు మొగ్గు చూపుతున్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగం అయితే నెలకు రూ.15 వేలు జీతం వస్తుంది. ఈ లెక్కన ప్రభుత్వం ప్యాకేజీ రూపంలో ఇచ్చే రూ.5 లక్షలు మూడు సంవత్సరాల్లో వస్తాయి. దీంతో, నిర్వాసితులు తమకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ నిర్వాసితులు గత ప్రభుత్వంలో అధికారులకు, మంత్రులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేకపోయింది. ఇటీవల మంత్రి అంబటి రాంబాబుకు కూడా నిర్వాసిత నిరుద్యోగుల సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు.

న్యాయం చేయాలి

నిర్వాసితులకు న్యాయం చేయాలని ఇప్పటి వరకూ 1460 అర్జీలు వివిధ స్థాయి అధికారులకు ఇచ్చాం. ఒక్క సమస్యపై ఇన్ని అర్జీలు ఎవరూ ఇచ్చి ఉండరు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నిర్వాసితులకు న్యాయం చేయాలి.

- నారాయణ రెడ్డి, శ్రీశైలం నిర్వాసితుల నిరుద్యోగ సంఘం అధ్యక్షులు

టిటిడి ఇఒ కుమారుడు మృతి

- నేడు కర్నూలులో అంత్యక్రియలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం ఇఒ ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళిరెడ్డి (28) గుండెపోటుతో మరణించారు. వివాహ వేడుకల్లో భాగంగా తన మిత్రునితో కలిసి చంద్రమౌళిరెడ్డి ఆదివారం మధ్యాహ్నం చెన్నైలో శుభలేఖలు పంచుతుండగా గుండెనొప్పి రావడంతో నగరంలోని కావేరి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రికి చేరేలోపే తీవ్ర గుండెపోటుకు గురైనట్లు గుర్తించిన డాక్టర్లు వెంటిలేటర్‌పై ఉంచి చికిత్సనందించారు. అయినా ఫలితం లేకపోవడంతో బుధవారం ఉదయం మృతిచెందినట్లు ఆస్పత్రి యాజమాన్యం ప్రకటించింది. చంద్రమౌళిరెడ్డి ముంబైలో ఉద్యోగం చేస్తూ సివిల్స్ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు. చెన్నై పారిశ్రామికవేత్త, టిటిడి చెన్నై స్థానిక సలహా మండలి అధ్యక్షులు ఎజె శేఖర్‌రెడ్డి కుమార్తెతో ఇటీవలే చంద్రమౌళిరెడ్డితో వివాహ నిశ్చయమైంది. జనవరి 26న వీరి వివాహం తిరుమలలోని శృంగేరి మఠంలో జరగాల్సి ఉంది. మరికొన్ని రోజుల్లో పెళ్లిపీటలు ఎక్కాల్సిన కుమారుడు మరణించడంతో ఇటు ధర్మారెడ్డి ఇంట, అటు వధువు కుటుంబంలోనూ విషాద ఛాయలు నెలకొన్నాయి. ధర్మారెడ్డి సొంతగ్రామమైన నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండలం పారుమంచల గ్రామంలో చంద్రమౌళిరెడ్డి అంత్యక్రియలను గురువారం నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అంత్యక్రియలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హాజరుకానున్నట్లు సమాచారం. చంద్రమౌళిరెడ్డి మృతిపట్ల సిపిఎం నేతలు కందారపు మురళి, జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ.జగన్మోహన్ రావు, టిటిడి అటవీ కార్మికుల సంఘం నేతలు ఈశ్వర్ రెడ్డి, తదితరులు ఓ ప్రకటనలో సంతాపం ప్రకటించారు.

మొక్కల సంరక్షణ బాధ్యత విద్యార్థులదే

ఆర్‌యు విసి ఆనందరావు

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

మొక్కల సంరక్షణ బాధ్యత విద్యార్థులు తీసుకోవాలని రాయలసీమ విసి ఎ.ఆనందరావు సూచించారు. అందుకే ప్రతి విద్యార్థికి ఒక మొక్కను జియో ట్యాగింగ్ చేశామన్నారు. బుధవారం రాయలసీమ యూనివర్సిటీలో సీఎం జన్మదిన వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు రక్తదాన శిబిరం, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. విసి ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఒక వ్యక్తి ఒక మొక్క ఒక కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేయాలన్నారు. భావితరాల సంరక్షణకు గాను ఇప్పటినుండి మొక్కలను పెంచాలని విద్యార్థులను కోరారు. అనంతరం సెనేట్ హాల్లో వర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన కేక్ కట్ చేశారు. రెక్టార్ సంజీవరావు, రిజిస్ట్రార్ మధుసూదన్ వర్మ, ప్రిన్సిపల్స్ సివి కృష్ణారెడ్డి, ఎన్‌టికె నాయక్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్



ఆర్‌యులో మొక్కలు నాటుతున్న విసి ఆనందరావు

భరత్ కుమార్, బిసి డిఇ కోఆర్డినేటర్ డాక్టర్ రాజశేఖర్, నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సురేంద్రబాబు, ఆంజనేయులు, టైం స్కేల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శంకర్, మీనాక్షి రెడ్డి పాల్గొన్నారు.


గణిత వారోత్సవాలను ప్రారంభిస్తున్న క్లస్టర్ యూనివర్సిటీ విసి సాయిగోపాల్

సిల్వర్ జూబ్లీలో గణిత వారోత్సవాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాలలో సివి రామానుజన్ జయంతి సందర్భంగా గణిత వారోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని క్లస్టర్ యూనివర్సిటీ విసి సాయి గోపాల్, రిజిస్ట్రార్ శ్రీనివాసులు గణిత నమూనాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లస్టర్ విసి మాట్లాడుతూ గణితం అనేది విద్యార్థుల్లో భయాందోళన ఉంటుందన్నారు. ఆ భయాందోళన తొలగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శనలో ప్రథమ స్థానంలో సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల ద్వితీయ స్థానంలో సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల, తృతీయ స్థానంలో రవీంద్ర మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు నిలిచారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివి సుబ్రహ్మణ్యం కుమార్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి.చంద్రశేఖర్, ఓబులేసు నాగసురేష్ పాల్గొన్నారు.

జాతీయ వాలీ బాల్‌కు ఉస్మానియా క్రీడాకారుడు చిన్న ఎంపిక

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్



ఈ నెల 23 నుండి చెన్నైలో నిర్వహించనున్న జాతీయ స్థాయి వాలీ బాల్ పోటీలకు ఉస్మానియా కళాశాలకు చెందిన ఎస్.చిన్న ఎంపికయ్యాడు. ఇటీవల జరిగిన అంతర్ యూనివర్సిటీ వాలీ పోటీలో పాల్గొని చక్కటి ప్రతిభ కనపరచిన చిన్నకు సౌత్‌జోన్ జాతీయ జట్టులో స్థానం కల్పించారు. ఉస్మానియా కళాశాలలో చిన్న బికామ్ మూడో సంవత్సరంలో చదువుతున్నాడు. ఈ సందర్భంగా ఉస్మానియా కాలేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అజ్రా జావీద్ , ప్రిన్సిపల్ సమీఉద్దీన్ ముజామిల్ , చిన్నను అభినందించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు రాఫీక్ అహ్మద్ , పట్టాభి పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

ప్రజాశక్తి -మద్దికెర



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వ్యాధినిరోధక టీకాలు వంద శాతం సక్రమంగా అమలు చేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డాక్టర్ రవికాంత్ అన్నారు. బుధవారం మద్దికెరలో సచివాలయం 2,3 సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రవికాంత్ మాట్లాడుతూ పిల్లలకు, గర్భిణీలకు క్రమం తప్పకుండా టీకాలు వేయాలని, ఆరోగ్య పరిస్థితులను గమనిస్తూ పలు సలహాలు అందించాలన్నారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న వ్యాధినిరోధక టీకాల లబ్దిదారులతో ఫీడ్ బ్యాక్ తీసుకొని, వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమంపై ఆరోగ్య విద్య అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నాగేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా, పబ్లిక్ హెల్త్ నర్స్ సరస్వతి, హెల్త్ సూపర్ వైజర్ సూర్య నారాయణ, కృష్ణమ్మ, హెల్త్ ప్రొవైడర్ అంజలి, హెల్త్ అసిస్టెంట్ ప్రకాష్ రావు, సువర్ణ, లక్ష్మి దేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి రాజశేఖర్

26న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక

- శ్రీశైలం పర్యటనను విజయవంతం చేయండి
- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలో ఈ నెల 26వ తేదీ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన కార్యక్రమాన్ని అధికారులందరూ సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఆదేశించారు. బుధవారం శ్రీశైలం దేవస్థానంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము పర్యటన కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. నిశాంతిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. శ్రీశైల దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్ రెడ్డి వారి చక్రపాణిరెడ్డి, డిఆర్ఒ పుల్లయ్య, దేవస్థాన ఈఓ లవన్న, సంబంధిత జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రపతి కార్యక్రమానికి సంబంధించి సంబంధిత అధికారులందరికీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. ఆ మేరకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేసేందుకు సిద్ధం కావాలన్నారు. సున్నిపెంట హెలిప్యాడ్‌లో ఒకేసారి మూడు హెలిక్యాప్టర్లు ల్యాండ్ అయ్యేలా అన్ని ఏర్పాట్లు ఈ నెల 23వ తేదీ ఉదయంలోగా పూర్తి చేసి ఇవ్వాలని ఆర్అండ్‌బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డిని ఆదేశించారు. ఈ నెల 24వ తేదీ ట్రయల్‌రన్ ఉంటుందని, అప్పటిలోగా అధికారులకు అప్పగించిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. హెలిప్యాడ్ సమీపంలో మూడు అగ్నిమాపక వాహనాలను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా అగ్నిమాపక అధికారిని ఆదేశించారు. కాన్వాయ్ వెంట న్యూరో సర్జన్, కార్డియాలజిస్ట్, ఇతర ప్రముఖ నిపుణులు ఫాలో కావడంతో పాటు రాష్ట్రపతి పాల్గొనే మూడు ప్రదేశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఒ, జిల్లా ఆసుపత్రి వైద్య అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నుండి శ్రీశైలం ప్రధానాలయంకు పారిశుధ్య చర్యలు ముమ్మరంగా చేపట్టడంతో పాటు సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. అలాగే మూడు ప్రదేశాల్లో తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ అంతరాయం లేకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిర్దేశించిన ఐదు ప్రదేశాల్లో జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను సూచించారు. రహదారిలో గుంతలు లేకుండా చూడటంతో పాటు సైడ్‌లో వైట్ పెయింటింగ్‌తో మార్కింగ్ ఇవ్వాలని ఆర్ అండ్ బి, ఎన్‌హెచ్ అధికారులను ఆదేశించారు. శ్రీశైల ప్రధాన గోపురమైన శ్రీకృష్ణదేవరాయ గోపురం వద్ద ఆలయ సాంప్ర దాయాలతో భారత రాష్ట్రపతికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, భ్రమరాంబ శ్రీ మల్లికార్జున స్వామి వారి ప్రత్యేక దర్శనానికి ఏర్పాట్లు చేయాలని దేవస్థాన కార్యనిర్వహణా ధికారిని ఆదేశించారు. అనంతరం నంది సర్కిల్‌లోని టూరిజం ఫెసిలిటేషన్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రసాద్ స్కీం కింద రూ.43.08 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టు పనుల ప్రారంభానికి ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసు కోవాలని టూరిజం డైరెక్టర్ ఈశ్వరయ్యకు సూచించారు. భద్రతా ఏర్పాట్లు, సేఫ్ రూమ్ సౌకర్యం, తదితర అన్ని రకాల ఏర్పాట్లలో ప్రొటో కాల్ ప్రకారం సక్రమంగా చేయా లన్నారు. తదుపరి భారత రాష్ట్రపతి సందర్శించే శివాజీ స్ఫూర్తి కేంద్రంలో కూడా ఏర్పాట్లు పరిశీలించేందుకు అధికారులను నియ మించాలని డిఆర్ఒను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాష్ట్రపతి పర్యటనకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవోలు శ్రీనివాసులు, వెంకటరెడ్డి, ఎం.దాసు, సంబందిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నేపథ్యంలో భద్రత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామున్, జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డి పరిశీలించారు.

ఏప్రిల్ చివరి వరకూ తెలుగుగంగ నీళ్లు ఇవ్వాలి

- ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - నంద్యాల

రబీ సీజన్ లో తెలుగు గంగ కెసి కెనాల్ కింద సాగు చేసుకున్న పంటలకు ఏప్రిల్ చివరి వరకు సాగునీరు అందించాలని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి.రమేష్ కుమార్, ఏ.రాజశేఖర్‌లు డిమాండ్ చేశారు. బుధవారం నంద్యాలలోని టి.నర్సింహయ్య భవన్‌లో ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్లో వేసిన అన్ని రకాల పంటలు దిగుబడి తగ్గాయని, అకాల, అధిక వర్షాలు, నకిలీ కల్తీ విత్తనాలు, ఎరువులు, వాతావరణ పరిస్థితులు, మాండూస్ తుఫాన్ వల్ల పంట దిగుబడి తగ్గి, రైతాంగం తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. రబీ సీజన్‌లో బాగా పంటలు పండేందుకు జిల్లా వ్యాప్తంగా ఇరిగేషన్,వ్యవసాయ అధికారులు తగిన తోడ్పాటు ఇవ్వాలని కోరారు. తెలుగు గంగ కాల్వ ద్వారా నీళు ఏప్రిల్ నెల చివరి వరుకు, ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందిచాలని కోరారు. వారబంది పద్ధతిలో కాకుండా రెగ్యులర్‌గా రబీ వరి పంట పండే వరకు నీ ళ్లు ఇవ్వాలని కోరారు. మాండూస్ తుఫాన్, నకిలీ పత్తి వితనాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టరిహారం చెల్లించాలని, పంటల బీమా వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు, జిల్లా ఉపాధ్యక్షులు బి రామేశ్వరరావు, నాయకులు సుధాకర్, సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు రావు, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను డిఇఒ అకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - గోస్పాడు

మండలంలోని జూలేపల్లిలో ఉన్న ఎంపిపిఎస్ పాఠశాలను డిఇఒ అనురాధ బుధవారం అకస్మిక తనిఖీ చేశారు. ఐదవ తరగతి విద్యార్థులను తెలుగు, గణితం, ఇంగ్లీషులో సామర్థ్యాలను పరిశీలించారు. జగనన్న విద్యా కానుక పంపిణీ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాడు-నేడు పనులను పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ సమయపాలన పాటించాలని, సెలవుల విషయంపై అధికారులకు ముందస్తు సమాచారం ఇచ్చి వినియోగించుకోవాలి సూచించారు.


విద్యార్థిని సామర్థ్యాలను తెలుసుకుంటున్న డిఇఒ

టిటిడి ఇఒ కుమారుడు చంద్రమౌళి ఆకస్మిక మృతి

- పారుమంచాల గ్రామంలో విషాదఛాయలు - నేడు అంత్యక్రియలు

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

టిటిడి ఇఒ ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి(28) గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఆదివారం గుండెపోటుకు గురైన చంద్రమౌళిని చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం ఉదయం కన్నుమూశారు. ఎక్మో సహా ఇతర చికిత్సలు అందించినా ప్రయోజనం లేకపోయిందని ఆసుపత్రి వర్గాలు ప్రకటించాయి. చంద్రమౌళి బుధవారం ఉదయం అకస్మిక మృతితో ఆయన స్వగ్రామమైన జూపాడుబంగ్లా పారు మంచాల గ్రామంలో విషాధ చాయలు అలుముకున్నాయి. చంద్రమౌళికి కొన్ని రోజుల క్రితమే నిశ్చితార్థం జరిగింది. పారిశ్రామిక వేత్త, టిటిడి చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షుడు ఎజె శేఖర్‌రెడ్డికుమార్తెతో వివాహం నిశ్చయమైంది. రెండు కుటుంబాలు శుభలేఖలు కూడా పంచు తున్నాయి. ఈక్రమంలోనే చెన్నై ఆళ్వారుపేటలోని బంధువులకు ఆహ్వాన పత్రిక ఇవ్వడానికి చంద్రమౌళి ఆదివారం మధ్యాహ్నం కారులో బయల్దేరారు. కాసేపటికే గుండెనొప్పిగా ఉన్నట్లు పక్కనే ఉన్న స్నేహితుడికి చెప్పడంతో వెంటనే సమీపంలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు. జనవరి26న వివాహం జరగాల్సి ఉండగా చంద్రమౌళి మృతి చెందడంతో ఇరు కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. పారుమంచాల గ్రామంలో చంద్రమౌళి అంత్యక్రియలు గురువారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.


చంద్రమౌళి(ఫైల్)

అంత్యక్రియలకు పలువురు మంత్రులు, అధికారులు హాజరయ్యే అవకాశం ఉండటంతో గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

నేడు సిఎం రాక

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గురువారం నంద్యాల జిల్లాలో పర్యటించ నున్నారు. జూపాడు బంగ్లా మండలం పారు మంచాలలో టిడిపి ఇఒ ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి రెడ్డి మృతి చెందిన నేపథ్యంలో ముఖ్యమంత్రి వారి గృహానికి వెళ్లి చంద్రమౌళి రెడ్డికి నివాళులు అర్పించనున్నారు. గన్నవరం విమానాశ్రయం నుంచి విమానంలో బయలుదేరి ఓర్వకల్లు విమానా శ్రయానికి మధ్యాహ్నం 2.50 కు చేరుకోనున్నారు. అక్కడి నుంచి పారు మంచాలలో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు హెలికాప్టర్ ద్వారా చేరుకోనున్నారు. హెలిపాడ్ నుంచి ధర్మారెడ్డి గృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించండి

- బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ విద్యార్థి, యుజన సమాఖ్య ఆధ్వర్యంలో ప్రచారం

ప్రజాశక్తి - నందికొట్కూరు

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ పోతుల నాగరాజును గెలిపించాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య నాయకులు కోరారు. పోతుల నాగరాజుకు మద్దతుగా బిసి, ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నందికొట్కూరు టౌన్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2023 మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రజా సంఘాలు, మేధావులు, విద్యావంతులు బలపరిచిన డాక్టర్ పోతుల నాగరాజును ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. డాక్టర్ పోతుల నాగరాజు 1998 డీఎస్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఎంపికై దాదాపు 2007 వరకు పని చేశారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి శాసనమండలి ఎన్నికలలో పోటీ చేసి కేవలం 454 ఓట్ల తేడాతో ఓడిపోయారన్నారు. విద్యార్థి దశ నుండే ఉద్యమాలకు ఆకర్షితుడై విద్యార్థి ఉద్యమ నాయకునిగా, నిరుద్యోగుల కోసం ప్రభుత్వాలను డిమాండ్ చేసి ఉద్యోగ నోటిఫికేషన్లు రావడంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో డాక్టర్ పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పెరుగ శివకష్ణ, శ్రీనివాసులు, సుదర్శన్ గౌడ్ వీరస్వామి మహబూబ్ బాషా, శివ శంకర్, హరీష్ కుమార్, లింగస్వామి, రాజేష్, అనిల్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

సిఐటియు జిల్లా మహాసభను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు వి.ఏసురత్నం

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఈనెల 27, 28 తేదీల్లో నంద్యాలలో జరుగుతున్న సిఐటియు నంద్యాల జిల్లా 2వ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, జిల్లా నాయకులు రణధీర్, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, మండల కార్యదర్శి భాస్కర్‌లు కోరారు. బుధవారం పట్టణంలోని సుదర్శన వర్మ భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఉద్యోగ, కార్మిక వర్గాలకు వారి పోరాటాలకు అండగా నిలుస్తున్న సిఐటియు జిల్లా రెండో మహాసభకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా కార్మిక, ఉద్యోగ, ప్రతినిధులు నాయకులు హాజరవుతున్నారని చెప్పారు. ఈ మహాసభల్లో భవిష్యత్తు ఉద్యమాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో సిఐటియు నాయకులు సురేంద్ర, రైట్ భాష, శివకుమార్, గణపతి, పుల్లయ్య, మంజుల, ప్రభావతి, శంషాద్ బి, అహ్మద్ బి, తదితరులు పాల్గొన్నారు.

పిఎం కిసాన్‌కు 56,998 మంది రైతులు దూరం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లాలో పిఎం కిసాన్ పథకానికి నోచుకోని రైతులు దాదాపు 56,998 మంది రైతులు ఉన్నారు. జిల్లాలో పలు టెక్నికల్ సమస్యల వల్ల అనేక మంది రైతులు పిఎం కిసాన్ పథకం ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు పంట ఈ క్రాప్ చేసుకున్న ప్పటికీ అర్హత లేక కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సొమ్మును కోల్పోతున్నారు. ఇందుకు కారణాలు ఈక్రాప్, బ్యాంకుల్లో ఆధార్ లింక్, ఎన్‌పిసిఐ వంటి ప్రక్రియను చేయించుకోకపోవడమే. ఈ క్రాప్ నమోదు చేసుకొని రైతు అకౌంట్‌కు ఆధార్ ఫెయిల్యూర్ అథటికేషన్ చేయించు కోని రైతులు 1248 మంది, బ్యాంకు ఆధార్ లింకు లేని వారు 3219 మంది, ఈకేవైసీ చేయించుకొని రైతులు 52,532 మంది ఉన్నారు. వీరందరూ పిఎం కిసాన్ లబ్ధి పొందాలంటే రైతు అకౌంట్‌కు ఆధార్ లింక్, అథటికేషన్, ఎన్‌పిసిఐ, ఈకెవైసి చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

మండలాల వారిగా ఆధార్ అథటికేషన్, ఎన్‌పిసిఐ, ఈకెవైసి చేయించుకోని రైతులు

మండలం	ఆధార్	ఎన్‌పిసిఐ	ఈకెవైసి
ఆళ్లగడ్డ	98	252	3866
ఆత్మకూరు	3	108	1376
బనగానపల్లె	183	336	3001
బండి ఆత్మకూరు	7	243	2552
బేతంచెర్ల	42	315	2083
చాగలమర్రి	102	225	2574
డోను	6	130	2796
దొర్నిపాడు	56	126	1384
గడివేముల	13	85	936
గోస్పాడు	35	173	1773
జూపాడుబంగ్లా	38	125	1662
కోవెలకుంట్ల	23	110	1214
కొలిమిగుండ్ల	76	23	1878
కొత్తపల్లి	60	118	1196
మిడుతూరు	52	185	2457
నందికొట్కూరు	9	135	1513
మహానంది	42	133	1202
నంద్యాల	10	254	2528
అవుకు	5	109	1108
పగిడ్యాల	9	85	597
పాములపాడు	25	24	1942
పాణ్యం	5	23	1569
ప్యాపిలి	1	1062	2631
రుద్రవరం	29	34	2631
సంజామల	51	256	2065
సిరివెళ్ల	16	254	1940
ఉయ్యాలవాడ	27	135	1214
వెలుగోడు	45	145	1092
శ్రీశైలం	0	0	3

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత పెంపు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- కోవెలకుంట్ల

వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంచుతాయని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని గులదుర్తి రోడ్డులో ఉన్న జ్యోతి విద్యానికేతన్ స్కూల్‌లో కరస్పాండెంట్ సవిత్ నాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్ సింధూరి ఆధ్వర్యంలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. వైజ్ఞానిక ప్రదర్శనలను ఎమ్మెల్యేతోపాటు స్టేట్ డెవలపింగ్ కార్పొరేషన్ చైర్పర్సన్ కర్ర గిరిజ హర్షవర్ధన్ రెడ్డి, డిఇఒ అనురాధ, ఎంఇఒ తిమ్మారెడ్డిలు తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచి, వారి ఆలోచనలకు సానపెట్టి నూతన ఆవిష్కరణలు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వైజ్ఞానిక ప్రదర్శనలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు 250 ప్రాజెక్ట్ లో నైపుణ్యం ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఉప సర్పంచ్ జి సి ఆర్ సూర్యనారాయణ రెడ్డి, జ్యోతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

గ్రేటర్ రాయలసీమ ఏర్పాటుతోనే సమస్యలు పరిష్కారం

- ప్రజలు ఆదరిస్తే ఎంపీ లేదా ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధం
-మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రాయలసీమ సమస్యలు పరిష్కారం కావాలంటే గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం ఏర్పాటుతోనే సాధ్యమవుతాయని గ్రేటర్ రాయలసీమ నాయకులు, మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 1979లో శాసనసభ్యునిగా ఉన్నప్పటినుండి మన ప్రాంత అభివృద్ధి, మన ప్రాంతానికి రావాల్సిన నీటి వాటా కోసం పోరాడుతూనే ఉన్నానన్నారు. సీమ ప్రాంతానికి పూర్తిస్థాయిలో నీరు పొందాలంటే సిద్దేశ్వరం ప్రాజెక్ట ఏర్పాటుతోనే సాధ్యమన్నారు. నాటి బ్రిటిష్ కాలంలోనే ప్రాజెక్టుకు రూపకల్పన జరిగిందన్నారు. శ్రీబాగ్ ఒడంబడిక ఒప్పందం అమలు కాక రాయలసీమకు రాజధాని, సాగునీటి విషయాల్లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. శ్రీశైలం నీటి విషయంలో కూడా మనకు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. తాను ప్రజల మనిషినని, వారి ఆకాంక్షల మేరకు వచ్చే ఎన్నికల్లో ఆటు అసెంబ్లీకి గానీ, ఇటు పార్లమెంటు స్థానానికి గానీ ఏ పార్టీ నుంచైనా బరిలో నిలుస్తానన్నారు. సమావేశంలో గంగుల తనయులు గంగుల ఫణి కృష్ణారెడ్డి, గంగుల భరత్ రెడ్డి, గంగుల ప్రహ్లాదరెడ్డి, అమర్ రెడ్డి, గొట్లూరు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి

బెలుంగుహల వద్ద వెయిటింగ్ హాల్ ప్రారంభం

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండల పరిధిలోని బెలుం గుహల వద్ద పర్యాటకుల కోసం ఏర్పాటు చేసిన వెయిటింగ్ హాల్‌ను ఎపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డివిజనల్ మేనేజర్ డీ.వీ.చంద్ర మౌళి,ది రామ్ కో సిమెంట్స్ లిమిటెడ్ నుండి ఫ్యాక్టరీ ప్రెసిడెంట్ రెడ్డి నాగరాజులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెలుం గుహలకు ఇటీవల కాలంలో పర్యాటకుల తాకిడి బాగా పెరిగిందన్నారు. పొరుగు రాష్ట్రాల నుండి కూడా అనేక మంది పర్యటకులు వస్తున్నారని చెప్పారు. పర్యాటకులు కూర్చొనేలా స్థలం, షాపులకు 4 గదులను నిర్మించినట్లు చెప్పారు. అనంతరం ఫ్యాక్టరీ ప్రెసిడెంట్ రెడ్డి నాగరాజును సన్మానించారు. కార్యక్రమంలో రామ్ కో సిబ్బంది, బెలుం గుహల సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు ఐకెపి వెలుగు కార్యాలయంలో మండల మహిళ సమైక్య ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో సుమిత్రమ్మ, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ పుల్లయ్య, పాస్టర్ రెవరెండ్ ప్రసాద్ బాబు, ఏపీఎంలు అంబమ్మ, అనురాధ, సీసీలు సౌభాగ్య, మనోహర్, నాగమణి హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాస్టర్ ప్రసాద్ బాబు క్రీస్తు పుట్టుక, క్రిస్టమస్ ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం కేకును కట్ చేసి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో విబికేలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు. **పాణ్యం :** మండల మహిళా సమాఖ్య ఆఫీస్ నందు ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఏపీఎం ఏఎన్ ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ హుస్సేన్ బి హాజరయ్యారు. స్థానిక పాస్టర్ లూకా హాజరై క్రీస్తు జన్మదినం గురించి వివరించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎన్ సరళమ్మ, సీసీలు, మండల సమాఖ్య ఓబీలు, వివోఏలు, మహిళలు పాల్గొన్నారు.


పాములపాడులో క్రిస్మస్ కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం

పంట వివరాలను ఈ క్రాప్ నమోదు చేసుకోండి

- జిల్లా వ్యవసాయ అధికారి టి. మోహన్ రావు



నంద్యాల కలెక్టరేట్ : రబీ సాగుకు సంబంధించి పంటలను ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి టి. మోహన్ రావు రైతులకు సూచించారు. బుధవారం ప్రజాశక్తితో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రబీలో సాధారణ విస్తీర్ణం 3,38,075.42 ఎకరాలలో పంట సాగు కాగా ఇప్పటివరకు 10,064.55 ఎకరాలలో ఈక్రాప్ నమోదయిందని పేర్కొన్నారు. తక్షణమే రైతులు వారి దగ్గరలో ఉండే రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి పంటల వివరాలను ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ క్రాప్‌లో పంటలు నమోదు కాకపోతే ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న పంటలకు, పిఎం కిసాన్, రైతు బీమా వంటి పథకాలు రావన్నారు. రైతులు ఈ అంశాలను గమనించి ప్రతి ఒక్క రైతు ఈ క్రాప్‌లో పంట నమోదు చేసుకోవాలని వెల్లడించారు. ఇటీవల కాలంలో మాండూస్ తుఫాను వల్ల పంటలకు నష్టపరిహారం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు పంట నష్టం అంచనా ఏవోలు ఏఈవోలు క్షేత్రస్థాయిలో తిరిగి వివరాలు సేకరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రాప్‌లో పంట నమోదు చేసుకుని ఉండి అర్హత కలిగిన వారు ఎవరైనా రైతులు పీఎం కిసాన్ పథకం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు లబ్ధి పొందని వారు ఉంటే వెంటనే ఆధార్ అథటికేషన్ చేయడంతో పాటు ఎన్‌పిసిఐ, ఈకెవైసి చేయించుకోవాలని తెలిపారు. **రుద్రవరం :** రబీలో రైతులు సాగు చేసిన పంటలకు ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి జ్యోతి రైతులను కోరారు. బుధవారం మండలంలోని పెద్దకంబలూరు గ్రామంలో పంట పొలాలను ఆమె సందర్శించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీలో సాగు చేసే పంటలను ఈక్రాప్ బుకింగ్ ద్వారా నమోదు చేసుకోవాలని, దీని ద్వారా ప్రభుత్వం అమలు చేసే వ్యవసాయ పథకాలు ప్రతి రైతు వరకు చేరుతాయని వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యసాయ సహాయకులు నవీన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు. **ఉయ్యాలవాడ :** మండలంలో రబీ సీజన్లో సాగుచేసిన పంటలను ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయించాలని మండల వ్యవసాయ అధికారి రాజేంద్ర తెలిపారు. కొండపల్లి గ్రామంలో ఈ క్రాప్ బుకింగ్‌ను ఆయన పరిశీలించారు. వచ్చే ఏడాది జనవరి చివరి నాటికి వంద శాతం బుకింగ్ పూర్తి అవుతుందని తెలిపారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వీడాలి

ఉయ్యాలవాడ : విధుల పట్ల నిర్లక్ష్యం వీడి పని చేయాలని కోవెలకుంట్ల ఏరియా కోఆర్డినేటర్ గురుస్వామి తెలిపారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ క్లస్టర్ పరిధిలోని అన్ని గ్రామాల్లో పొదుపు మహిళలకు సకాలంలో రుణాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రుణాల రికవరీలో జాప్యం చేయవద్దని సిబ్బందికి హెచ్చరించారు. ప్రతి నెలా గ్రామైక్య సంఘం సమావేశాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వెలుగు ఎపిఎం శేఖర్, సిసి గంగన్న పాల్గొన్నారు.



మానవాళి మనుగడకు మొక్కలే ఆధారం

ప్రజాశక్తి - రుద్రవరం

మొక్కలు నాటడం ద్వారా మానవాళి మనుగడకు ఎంతో ఉపయోగ పడతాయని చలమ రేంజ్ అధికారి ఈశ్వరయ్య తెలిపారు. బుధవారం రుద్రవరం సబ్ డివిజన్ పరిధిలోని చలమ రేంజిలోని మహదేవపురం గ్రామంలో జడ్పీహెచ్ ఉన్నత పాఠశాలలో జగనన్న పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా హెచ్ఎం హరిచంద్ర రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నరహరిలతో కలిసి ఆయన విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసి, పాఠశాల ఆవరణలో నాటారు. కార్యక్రమంలో పెద్దకంబలూరు ఫారెస్ట్ సెక్షన్ అధికారి శ్రీనివాసులు, చలమ సెక్షన్ అధికారి ఎల్లమ్మ, బీట్ ఆఫీసర్లు రామారావు, రామేశ్వరి, నరేంద్ర, పంచాయతీ కార్యదర్శి రమణ, పాఠశాల కమిటీ చైర్మన్ నాగలక్ష్మి, వైస్ చైర్మన్ హుస్సేన్ బి, వార్డు మెంబర్లు, పుల్లయ్య, పగులయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలి

పాములపాడు : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే గ్రామాలు, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఐకెపి వెలుగు ఆత్మకూరు ఏరియా కోఆర్డినేటర్ పుల్లయ్య అన్నారు. గత రెండు రోజుల నుండి వెలుగు కార్యాలయంలో పొదుపు మహిళలకు ఆర్థిక అభివృద్ధిపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ఏసి పుల్లయ్య మాట్లాడారు. ప్రభుత్వం పొదుపు సంఘాల ద్వారా చిన్న చిన్న వ్యాపారాలకు ఐకెపి ద్వారా సహకారం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే రుణాలను అందుకొని ఆర్థికంగా కుటుంబాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎంలు అనురాధ, అంబమ్మ, సీసీలు సౌభాగ్య, మనోహర్, నాగమణి పాల్గొన్నారు. **పగిడ్యాల :** పొదుపు సంఘాల మహిళలు, వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపిడిఒ వెంకటరమణ, ఇఒఆర్‌డి పుల్లయ్య తెలిపారు. మండలంలోని గ్రామ పొదుపు సంఘాల విజన్ బిల్డింగ్ శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. మహిళలు కుటుంబాలను ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. గామాలను కూడా ఆదర్శంగా తీర్చి దిద్దాలని మహిళతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎపిఎం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

బేతంచెర్ల : మండలంలోని ముద్దవరం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఎం.శరన్మయి యోగా అండర్-14లో ఈనెల 19న కర్నూల్ అవుట్డోర్ స్టేడియంలో జరిగిన పోటీలలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికయినట్లు హెచ్ఎం సర్వేశ్వర ఆచారి తెలిపారు. బుధవారం పాఠశాలలో విద్యార్థిని అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు అరుణ మాట్లాడుతూ ఈనెల 22, 23 తేదీలలో తూర్పుగోదావరి జిల్లాలో జరుగుతున్న రాష్ట్రస్థాయి యోగా విభాగంలో విజేతగా గెలుపొందాలని ఆకాక్షించారు. గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

స్కూల్ నిర్మాణం నాణ్యతగా చేపట్టండి : ఎంపిపి

బేతంచెర్ల : బిసి రెసిడెన్షియల్ స్కూలు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టి త్వరగా పూర్తి చేయాలని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గోరుమానుకొండ గ్రామం సమీపంలో రూ. 36 కోట్లతో నిర్మిస్తున్న బిసి రెసిడెన్షియల్ స్కూలు నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేతంచెర్ల పట్టణంలో బుగ్గన వంశస్థుల నుండి పాఠశాలలు, ఆస్పత్రులు, కళ్యాణ మండపాలు, పశువుల ఆసుపత్రులను ప్రజల సౌకర్యాల కోసం ఆనాడే కట్టించారని చెప్పారు. కార్యక్రమంలో గోరుమానుకొండ సర్పంచి కోడె వెంకటేశ్వర్లు, ముస్లిం మైనార్టీ జిల్లా కన్వీనర్ ఎస్.మూర్తిజావలి, మండల నాయకులు తిరుమలేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణ కళాశాల, స్కూల్స్ ఫీజుల దందాను అరికట్టాలి

నంద్యాల అర్బన్ : నారాయణ కళాశాల, స్కూల్స్ ఫీజుల దందాను అరికట్టాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు డిమాండ్ చేశారు. బుధవారం నంద్యాల జిల్లా కేంద్రంలో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఐఒ, డిఇఒలు నారాయణ విద్యాసంస్థల నుండి ముడుపులు తీసుకోవడం మానుకొని వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. విద్యాశాఖ అధికారులు నిద్రమత్తు వీడి చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రి స్వామి, నాయకులు వెంకటేష్, చంద్రశేఖర్, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల వయోపరిమితి పెంచాలి

ప్రజాశక్తి - నంద్యాల

రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా నిరుద్యోగులకు సానుకూలంగా స్పందించి ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల వయోపరిమితి పెంచాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం నంద్యాల పట్టణంలోని శ్రీనివాస్ నగర్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం సిఎం జగన్ ఫొటోకు వినతిపత్రం అందజేశారు. డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సిసింద్రీ, శివ శంకర్, సహాయ కార్యదర్శి సతీష్, నాయకులు బ్రహ్మం, శంకర్, రవి, చెన్నయ్య, కిరణ్ తదిరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య తప్పక పెంచాలి

కొలిమిగుండ్ల : మండలంలో పరిధిలో ఉపాధి కూలీల సంఖ్య వచ్చే వారంలో తప్పక పెంచాలని ఎంపిడివో సుబ్బరాజు అన్నారు. బుధవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్‌తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లేబర్ రిపోర్టింగ్, రిజిస్టర్ నిర్వహణ, జాబ్ కార్డ్ అప్డేషన్, ఎస్‌డబ్ల్యుపిసి షెడ్స్ నిర్వహణ, హార్టికల్చర్, అవెన్యూ ప్లాంటేషన్ తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ కన్సల్టెంట్ రాజ బాబు, సిఒ, ఎఒలు, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు

స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - రుద్రవరం

స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సెర్ప్ శ్రీనిధి డీజీఎం సురేంద్ర తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం మండలం రుద్రమదేవి మహిళాసమాఖ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్త్రీనిధి రుణాలు మంజూరు, మరియు రుణాలరికవరీ గురించి మహిళలకు వివరించారు. స్త్రీనిధి ఏజీఎం నాగప్రసాద్, డిపిఎం ఏసి దానం, శ్రీనిధి మేనేజర్ ఫరూక్, ఏటీఎం ప్రసాద్, సీసీలు దేవానందం, పబ్బతి పుల్లయ్య, పుల్లయ్య, హాజరయ్య, చంద్రపాల్, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు. **పాణ్యం :** మహిళలు జీవనోపాధి పెంచుకోవాలని డిపిఎం డాక్టర్ అనిల్, వెటర్నరీ ఏడి కమలాకర్, ఎంపీపీ హుస్సేన్ బీ, ఏపిఎం ఏఎన్ ప్రసాద్, మండల సమాఖ్య అధ్యక్షులు సరళమ్మ పేర్కొన్నారు. వెలుగు సీసీలు, మండల సమాఖ్య ఓబీలు, వివోఏలు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా సిఎం పుట్టిన రోజు వేడుక

- మెగా రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు

నంద్యాల జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఎమ్మెల్యేలు, వైసిపి నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్‌లు కట్ చేశారు. రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్తదానం చేశారు. అలాగే అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల పట్టణంలోని పెద్ద మార్కెట్ యార్డ్‌లో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వైసిపి నాయకులు కార్యకర్తలు శ్రేణులు, యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పి పి మధుసూదన్ రెడ్డి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే మధు చిన్నపిల్లల ఆసుపత్రిలో డాక్టర్ రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి వేడుకలను నిర్వహించారు. **ఆళ్లగడ్డ :** స్థానిక అతిథి గృహం ఆవరణంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని శాసనమండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రారెడ్డిలు ప్రారంభించారు. అనంతరం గ్రామ సచివాలయ ఉద్యోగుల సమక్షంలో కేక్ కట్ చేశారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, వైకాపా నాయకులు గంగుల మనోహర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, చాగలమర్రి ఎంపీపీ వీరభద్రుడు, షేక్ బాబులాల్, భూమా చెంచిరెడ్డి, చిన్నపిల్లల వైద్యులు సురేంద్ర, కాంట్రాక్టర్ శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ అవరణంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 50 కేజీల కేక్ కట్ చేశారు. మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో రక్తదానం చేశారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మండల కన్వీనర్ గుండం నాగేశ్వర రెడ్డి, ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ శనివారాపు వెంకట్రామిరెడ్డి, జెడ్పిటిసి లక్ష్మీ సుబ్బమ్మ, మండల ఉపాధ్యక్షురాలు మంగవరపు లక్ష్మీదేవి,జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మంగవరపు శివ రామిరెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సాదుల శివ శంకర్ రెడ్డి, కో- ఆప్షన్ మెంబర్ అనిల్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ప్రియదర్శిని వద్దాశ్రమంలో వైసీపీ నాయకులు 6వ వార్డు మెంబెర్ సురేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. **డోన్ :** పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు సట్టి. రాజశేఖర్ ఆధ్వర్యంలో రెవరెండ్ పాస్టర్ నందం ఐజక్ ప్రతేక ప్రార్ధనలు నిర్వహించారు. క్రిస్టియన్ నాయకులు లారెన్స్, శిఖామణి, మధు, రమేష్, యేసురత్నం, రాయప్ప తదితరులు పాల్గొన్నారు. అలాగే లెప్రసీ కాలనీలో 30వ వార్డ్ కౌన్సిలర్ ఆర్ట్ రమణ ఆర్థిక సౌజన్యంతో చీరలు పంపిణీ చేశారు. పరిశీలకుడు కోన మురళీధర్ రెడ్డి, నాయకులు గజేంద్రనాథ్ రెడ్డి పోస్ట్ ప్రసాద్ పాల్గొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో, పొట్టి శ్రీరాములు విగ్రహం నందు వైఎస్ఆర్ రఫీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు కౌన్సిలర్ దార హరినాథ్ రెడ్డి, అశోక్, కృష్ణ నాయుడు, దుబాయ్ శీను, చాంద్, రఫీ, ఇంతు, రహంతుల్లా, ఆచారి పాల్గొన్నారు. **నంద్యాల అర్బన్ :** ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి కార్యలయంలో ఎంపీ కుమారుడు, భారతి సీడ్స్ ఎండి పోచా జనార్ధన్ రెడ్డి కేక్ కట్ చేశారు. టెలికాం అడ్వయిజరీ కమిటీ మెంబర్ పోలూరు నాగేశ్వర రెడ్డి, శంకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. **అవుకు :** దివంగత ఎమ్మెల్సీ చల్లా భగీరథ రెడ్డి సతీమణి జడ్పిటిసి చల్ల శ్రీలక్ష్మి వైఎస్ఆర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. **కొలిమిగుండ్ల :** మండలంలోని వైసిపి కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో మండల కన్వీనర్ అంబటి గురువురెడ్డి, సీనియర్ నాయకులు పేరం సత్య నారాయణరెడ్డి, సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, అంకిరెడ్డిపల్లె లక్ష్మీకాంతరెడ్డి, రాంమెహన్ రెడ్డి, సత్తిగాడు రామిరెడ్డిలతో కలిసి కేక్ కటింగ్ చేశారు. అనంతరం.రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిచంని రక్తదాన శిబిరంలో ఎర్రబోతుల పాపిరెడ్డి, అంబటి గురువు రెడ్డి, ఎస్వీ కృష్ణారెడ్డిలు రక్తదానం చేశారు. మొలక రాజారెడ్డి, యాపర్ల వెంకటేశ్వర రెడ్డి, కంబగిరి స్వామి తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూరు :** ఎంపిపి దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, మండల ఇంచార్జీ భారెడ్డి శ్రీనివాస రెడ్డిల అధ్వర్యంలో పార్టీ పరిశీలకుడు తేర్నేకల్లు సురేంద్ర రెడ్డి, శ్రీశైల నియోజక వర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డిలు కేక్ కట్ చేశారు. ఆనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త దాన శిబిరాన్ని పరిశీలించి రక్త దాతలకు పండ్లు, పలహారాలు పంపిణీ చేశారు. దేసు వెంకట రామిరెడ్డి, సుజాతమ్మ, గ్రామ సర్పంచ్ సంధ్య, మండల ఉపాధ్యక్షులు రాగాల వెంకటరమణ,ముంతల మధు రాణి, ఎంపీటీసీ పుల్లయ్య, ముడిమేళ పుల్లారెడ్డి, చిన్న మద్దిలేటి పాల్గొన్నారు. **పగిడ్యాల :** పగిడ్యాల సర్పంచు పెరుమాళ్ళ శేషన్న, ఎంపిటిసి పగడం గోపాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నాయకులు భూషిరెడ్డి, గౌండ చాంద్‌బాష, నాయకులు పాల్గన్నారు. లక్ష్మాపురంలో వైసిపి నాయకులు ఉస్మాన్‌భాష, వెంకట్ ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. **పాములపాడు :** వైసిపి నాయకులు టిఎన్ఆర్ వెంకటేశ్వర్లు, బత్తిని చరణ్ కుమార్‌లు కేక్ కట్ చేశారు. మధు, గోపాల్, సురేష్, కమలాకర్, హిదాయతుల, రామకృష్ణ, ప్రవీణ్ పాల్గొన్నారు. **ఆత్మకూరు :** మున్సిపాలిటీ కార్యాలయం వద్ద చైర్మన్ డాక్టర్ ఆసియా కేకు కట్ చేశారు. అనంతరం కౌన్సిలర్‌తో కలిసి మొక్కలు నాటారు. ఇందిరేశ్వరంలో మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో, పార్టీ కార్యాలయంలో శిల్ప కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వైస్ చైర్మన్ రాజగోపాల్, ఎంఏ రషీద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. **సంజామల :** మండలంలోని నొస్సం గ్రామంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మలికిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్యప్రకాశ్ రెడ్డి, పెండేకంటి కిరణ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు చిన్నబాబు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** మున్సిపల్ వైస్-చైర్మన్ మహమ్మద్ రబ్బాని, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్‌లు రబ్బాని కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన భారీ కేకును ఎమ్మెల్యే ఆర్థర్ కట్ చేశారు. రాష్ట్ర ఉర్దూ అకాడమిక్ చైర్మన్ సుకుర్ మీయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు. జై కిసాన్ పార్కులో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. **కొత్తపల్లి :** కొత్తపల్లిలో ఎంపీపీ కుసుమలత, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ముసలమడుగులో మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిగాయి. ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా గల పోలీస్ గ్రౌండ్‌లో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డిల ఆధ్వర్యంలో మెగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ నాగభూషణం రెడ్డి, చలం రెడ్డిలు కేక్ కట్ చేశారు. కమిషనర్ రమేష్ బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు **వెలుగోడు :** పట్టణంలో వైఎస్ఆర్సిపి అధ్యక్షులు అంబాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. దేశం తిరుపం రెడ్డి,ఎంపీపీ లాలం రమేష్, సర్పంచ్ వేల్పుల జైపాల్, షంషీర్ అలీ, వైస్ ఎంపీపీ నసీరుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



రక్తదానం చేస్తున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్



రక్తదాతకు పత్రం అందజేస్తున్న నంద్యాల మున్సిపల్ చైర్మన్



కేక్ కట్ చేస్తున్న డాక్టర్ రాకేష్ రెడ్డి



కేక్ కట్ చేస్తున్న ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్



వైఎస్ఆర్.రఫీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు



రక్తదానం చేస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



కేక్ కట్ చేస్తున్న సర్పంచి పెరుమాళ్ళ శేషన్న



అవుకులో కేక్ కట్ చేస్తున్న జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మీ



డోన్‌లో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు

దళితులకు భూములు చూపించండి : సిపిఎం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మిడుతూరు, చాబోలు గ్రామస్తుల సమస్యలు పరిష్కరించాలని, దళితులకు భూములు చూపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. బుధవారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు గ్రామస్తులతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిడుతూరు మండల కేంద్రంలో 46 దళిత, బిసి కుటుంబాలకు 1996లో అలగనూరు పొలిమేరలో పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చారని, ఆ భూములపై బ్యాంకులో పంట రుణాలు తెచ్చుకున్నారని తెలిపారు. కానీ ఇంతవరకు దళితులకు భూములు చూపించలేదన్నారు. అలాగే జూపాడుబంగ్లా మండలం చాబోలు గ్రామంలో 100 కుటుంబాలు దళితులు, బీసీలు నివాసం ఉన్నారని శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి సర్వం కోల్పోయారని నేడు పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు పనులు విస్తరణ పేరుతో నీటి మునగ భూములను లాక్కుంటున్నారని తెలిపారు. బ్లాస్టింగ్ వల్ల ఇండ్లు పగుళ్లు వచ్చాయని, విపరీతమైన దుమ్ము దూళితో పిల్లలు, పెద్దలు రోగాలకు గురవుతున్నారని తెలిపారు. చాబోలు గ్రామస్తులకు జూపాడు బంగ్లా మండల కేంద్రంలో ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్క గృహాలు నిర్మించి ఇవ్వాలని, ఎన్ఎస్‌సి వారంలో కుటుంబానికి రెండు ఎకరాల భూమి ఇచ్చి జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం సుధాకర్, కోశాధికారి ఆర్ ఈశ్వరయ్య, సిపిఎం మిడుతూరు మండల కార్యదర్శి ఓబులేసు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రత్నమయ్య, బంగారయ్య మిడుతూరు గ్రామస్తులు సుజ్ఞానం, జయరాముడు, చాబోలు గ్రామస్తులు నాగన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఏవోకు వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

గడప వద్దకే సంక్షేమ పాలన : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

పరిపాలనను ప్రతి ఇంటి గడపవద్దకు తీసుకువచ్చిన ప్రజానాయకుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే తొగూర్ ఆర్థర్ తెలిపారు. బుధవారం మండలంలోని మండ్లెం గ్రామంలో నూతనంగా రూ. 40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ. 21.8 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో 541 రకాల సేవలను నిర్దేశిత కాలంలోగా అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుట్టల కపమ్మ, గ్రామ నాయకులు రాఘవ రెడ్డి, మోహన్ రెడ్డి, దేవ సహాయం, మండల తహసిల్దార్ పుల్లయ్య యాదవ్, మండల అభివద్ధి అధికారి మంజుల వాణి, ఈఒఆర్డి మనీ మంజరి, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ బషీర్, ఎంపీటీసీ కృపాకర్, తుడిచర్ల గ్రామ సర్పంచ్ బాల మద్దిలేటి, తంగడంచ గ్రామ ఉపసర్పంచ్ కరుణాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు జంగాల పెద్దన్న , కిరణ్ కుమార్ రెడ్డి, దిలీప్, ఖాజా తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** ప్రజల సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. డోన్ పట్టణంలోని 12వ సచివాలయ పరిధిలో 21వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వార్డులో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,మున్సిపల్ వైస్ చైర్మన్ జాకిర్ హుస్సేన్, కౌన్సిలర్లు సాదిక్,ఆర్ట్ రమణ, మల్లికార్జున రెడ్డి, నాగేంద్ర, మహేశ్వర రెడ్డి,దారా హరినాథ్ రెడ్డి, సుంకన్న, వైసిపి నాయకులు పోస్ట్ ప్రసాద్, మల్యాల శీను, అశోక్, జాకీర్, భాస్కర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మండ్లెం గ్రామంలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్



డోన్‌లో ప్రజలకు కరపత్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్న వైసిపి నాయకులు

గడప గడప కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువు రెడ్డి

కొలిమిగుండ్ల : మండలంలో నేటి నుంచి జరిగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువురెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22, 23న కనకాద్రిపల్లి గ్రామంలో, 24న ఇటిక్యాల గ్రామంలో జరిగే గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పాల్గొంటారని చెప్పారు. మండల సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

ఉపాధి సమస్యలు పరిష్కరించాలి : వ్యకాసం

నంద్యాల : ఉపాధి పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న 42 చెంచుగూడెంలలో ఐటిడిఎ ద్వారా ఉపాధి పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నాగేశ్వరావు, ఎం.సుధాకర్, కోశాధికారి ఈశ్వరయ్యలు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం నంద్యాల జిల్లా జాతీయ ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ రామచంద్ర రెడ్డికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటికీ ఉపాధి కూలీలు చేసిన పనికి బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. పనిచేసే చోట సౌకర్యాలు ఏర్పాటు చేయలేదన్నారు. ప్రధానంగా ఐటిడిఎ ద్వారా జిల్లాలోని 42 చెంచుగూడెంలలో ఉపాధి పనులు కల్పించాలన్నారు. కొన్ని చోట్ల పనిచేసిన మస్టర్లో పేర్లు నమోదు కాలేదు అన్నారు. వలసలు నివారించాలంటే జనవరి నుండి ఉపాధి పనులు నంద్యాల జిల్లాలో ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో నంద్యాల మండల అధ్యక్ష కార్యదర్శులు రత్నమయ్య, బంగారం, మిడుతూరు మండలం కార్యదర్శి ఓబులేసు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజ స్థంభ ప్రతిష్టాపన

పాణ్యం : మండలంలోని పిన్నాపురం గ్రామంలో ధ్వజ స్థంభం ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారు. ఆయనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పిన్నాపురం గ్రామం ప్రపంచ పటంలోనే గొప్పగా నిలుస్తుందని అన్నారు. విండ్ పవర్, హైడ్రల్ పవర్, సోలార్ పవర్‌లతో గొప్పగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సద్దల సూర్యనారాయణ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, చందమామ బాబు, పాలం చంద్ర శేఖర్ రెడ్డి, ఎల్లగౌడ్, గని సత్యాలు, సర్పంచ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

సచివాలయాలను ఎంపిడిఒ ఆకస్మిక తనిఖీ

ఆత్మకూరు : మండలంలోని సిద్దాపురం, కృష్ణాపురం సచివాలయాలను ఎంపీడీవో జి.వి.మోహన్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. సిబ్బంది బయోమెట్రిక్ హాజరు రిపోర్ట్, లీవ్ రిజిస్టర్, మూవ్మెంట్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఎటువంటి అనుమతి లేకుండా బయటికి వెళ్లిన సచివాలయం సిబ్బందికి మెమో జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ స్పందన కార్యక్రమం మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం వారు ఇచ్చిన యూనిఫాంలో ఆఫీస్‌కి హాజరు కావాలని, బయోమెట్రిక్‌ఉదయం 10:30 వేయాలన్నారు. అనంతరం కృష్ణాపురం జగనన్న కాలనీలను సందర్శించారు.

అక్రమ సంపాదనపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై ఉండదా..?

- డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - డోన్

వైసిపి నాయకులకు అక్రమ సంపాదన మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యల పైన ఉండడా అని టిడిపి డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి ప్రశ్నించారు. బుధవారం డోన్ పట్టణంలో 32వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పట్టణ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి హాజరై మాట్లాడుతూ వార్డులో రోడ్లు సరిగ్గా లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వైసిపి నాయకులకు సమస్యలను తెలిపినా స్పందించడం లేదని ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు. వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే డోన్ నియోజకవర్గంలో టిడిపిని గెలిపించుకుని నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి విజయ్ భట్, బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లికార్జున, నాయకులు మస్తాన్, కేబుల్ కిరణ్, అలీబాబా, జిలేబి ధను, నీలం ప్రభాకర్, మధుసూదన్ రెడ్డి , పెద్ద మస్తాన్, రామాంజనేయులు, పెద్ద కాంత్, ఖాజా, నభి, మాబు, లారీల బాషా, మయూర్ గౌడ్, అలంకొండ నబి, ఉడుములపాడు నాగేంద్ర, రమేష్ గౌడ్, కొసనపల్లె రామాంజనేయులు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న ధర్మవరం సుబ్బారెడ్డి

మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు : ఎంఇఒ

పగిడ్యాల : మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఇఒ సుభాన్ వంట నిర్వాహకులకు హెచ్చారించారు. బుధవారం మండలంలోని సంకిరేణిపల్లె, తూర్పు వనుములపాడు, బీరవోలు గ్రామాల్లోని ఎంపిపి పాఠశాలలను ఆయన తనికీ చేశారు. తూర్పు వనుములపాడు ఎంపిపి పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత లేకపోవడంతో వంట నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విజిటేబుల్ అన్నం సక్రమంగా ఉడకలేదని మండిపడ్డారు. మీ ఇంట్లో కూడా ఇలాగే వండుకుంటారా అని ప్రశ్నించారు. అన్నం ఉడకకపోతే పిల్లలు ఎలా తింటారని అసహనం వ్యక్తం చేశారు. మెను ప్రకారం భోజనం పెట్టాలని లేనిపక్షంలో చర్యలు తప్పావన్నారు. మరోసారి ఇలాంటి పొరపాటు జరిగితే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతం నాడు-నేడు పనులను, పాఠశాలలలో రికార్డులను, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు.

పూర్ణాహుతితో ముగిసిన చండీ హోమం

బనగానపల్లె : మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానంలో పూర్ణాహుతితో చండీ హోమం బుధవారం ముగిసింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ చండీ హోమంలో పాల్గొన్నారు. చౌడేశ్వరి దేవి మాత దీక్షా స్వీకరించిన భక్తులు దీక్ష విరమణ చేశారు. పూర్ణాహుతి అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రామానుజన్ ఆలయ సిబ్బంది పూజారులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం : హోమం సందర్భంగా ఆలయ ఈవో రామానుజన్, చౌడేశ్వరి దేవస్థానం మాజీ చైర్మన్, టిడిపి మండల అధ్యక్షులు పివి.కుమార్ రెడ్డిలు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు రాజ్ కుమార్, జయ మాధవరెడ్డి, భార్గవ్ రెడ్డిల ఆధ్వర్యంలో రోగులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.

జీతాలు చెల్లించాలని కార్మికుల నిరసన

ఆళ్లగడ్డ : తమకు రావాల్సిన జీతాలు చెల్లించాలంటూ అవుట్సోర్సింగ్, పారిశుద్ధ్య కార్మికులు బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ రెండు నెలలు పూర్తి అయి, మూడో నెల గడిచినా కూడా ఇంతవరకు తమకు జీతాలు రాలేదనిఆవేదన వ్యక్తం చేశారు. క్రిస్టమస్ పండగ మూడు రోజులు మాత్రమే ఉందని, ఇంతవరకు జీతాలు రాకపోవడంతో పండుగ పస్తులతో చేయవలసి వస్తుందన్నారు. ఈనెల 11న బకాయి వేతనాలను వెంటనే అందజేయాలని కమిషనర్ రమేష్ బాబుకు వినతి పత్రం అందజేసినా ఇంతవరకు జీతాలు రాలేదన్నారు. అధికారులు చెప్పిన ప్రకారమే విధులు నిర్వహిస్తున్నామని, జీతాల విషయంలో మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు జీతాలు చెల్లించాలని కార్మికులు కోరారు.